
## నూతన పంప్‌హౌస్, సర్వీస్ రిజర్వాయర్ పనుల పరిశీలన



జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ 2లో..

# కరీంనగర్ వార్త



ఆదివారం 4, డిసెంబర్, 2022 16 పేజీలు

# రామగుండం బల్దియాపై రాజకీయ నీడలు?



## నిన్న టౌన్ ప్లానింగ్... రేపు ఇంజనీరింగ్ ?

## ఖాళీ అవుతున్న ముఖ్యమైన శాఖలు

గోదావరిఖని, ప్రభాతవార్త : రామగుండం నగర పాలక సంస్థలో రాజకీయ నీడలు కమ్ముతున్నాయి. ఫలితంగా నిర్వహణ కుంటు పడిపోయే అవకాశాలు ఉన్నాయని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ముఖ్యమైన శాఖలలో డిజిగ్నేషన్ పోస్టులు చాలా వరకు ఖాళీగా ఉన్నాయి. ఖాళీగా ఉన్న పోస్టులను పూరించాల్సింది పోయి ఉన్న అధికారులు అడ్డంకులుగా తయారయ్యారని భావించి ఉన్న వారిని సైతం బదిలీ చేయించడానికి సిద్ధం అవుతున్న ఉధంతాలు పలువురిని కలవర పెడుతున్నాయి. మున్సిపాలిటీ సక్రమంగా నడవాలంటే అక్కడ ముఖ్యంగా టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, శానిటేషన్ విభాగాలలో పనులు సక్రమంగా నడవాలంటే డిజిగినేటెడ్ ఆఫీసర్లు ఖచ్చితంగా ఉండాలి.

## ఆరోగ్య రక్ష కిట్లు

# అందేది ఎప్పుడో....?



## కోవిడ్ తర్వాత పరిస్థితులతో పూర్తిగా మూతపడ్డ పాఠశాలలు

సిరిసిల్ల,ప్రభాతవార్త : సర్కారు బడుల్లో చదువుతున్న కిశోర బాలికలకు ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య రక్ష కిట్లు పంపిణీ గత మూడేళ్లుగా నిలిచిపోయింది. దీంతో కిశోర విద్యార్థినీలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. 2019 వరకు ఆరోగ్య రక్ష కిట్లు పంపిణీ సజావుగా సాగింది. 2020 మార్చి కోవిడ్ తర్వాత పరిస్థితులతో పాఠశాలలు పూర్తిగా మూతపడ్డాయి. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు నెలలు కావస్తున్నా ఆరోగ్య రక్ష కిట్లు తిరిగి ప్రభుత్వం పంపిణీ ప్రారంభించలేదు. గవర్నమెంటు పాఠశాలలో చదువుతున్న బాలికల్లో అధికశాతం మంది నిరుపేదల కుటుంబాలకు చెందినవారు కావడంతో సొంతగా రుతు రుమాళ్ళు వంటివి కొనుగోలు చేయలేని పరిస్థితి వారిది.

2 లో..

## ఎట్టకేలకు

# ఎన్నికలకు సై



16లో..

గోదావరిఖని, ప్రభాతవార్త : సింగరేణి సంస్థలో మూడు నెలల కాలంలో గుర్తింపు సంఘాల ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర కార్మిక శాఖ నుంచి సింగరేణి యాజమాన్యంకు లేఖలు రాశారు. ఈ మేరకు నవంబర్ 29వ తేదీన కేంద్ర కార్మిక శాఖ అధికారులు పంపించిన లేఖ అందినట్లు ప్రత్యుత్తరాలు కూడా అందాయి. యాజమాన్యం కూడా కార్మిక యూనియన్ కార్యకలాపాలు కొనసాగిస్తున్న కార్మిక సంఘాల న్నింటికి ఈ నెల 5వ తేదీన ఒక సమావేశంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రక్రియ ప్రారంభిస్తారు.

గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కేంద్ర కార్మిక శాఖ అధికారులు

ఎన్నికల చుట్టూ తిరుగుతున్న కార్మిక సంఘాలు

- ఎన్నికల ప్రక్రియ షురూ

## రాజన్న సిరిసిల్ల జిల్లాకు దేశ స్థాయిలో అరుదైన ఘనత




స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2023 నవంబర్ మాసంలో 4స్టార్ కేటగిరీలతో దేశంలోనే మొదటి స్థానం

కేంద్ర ప్రభుత్వ తాగునీరు, పారిశుధ్య మంత్రిత్వ శాఖ జిల్లా అధికారులకు ప్రశంస

జిల్లాకు మొదటి స్థానం దక్కడం పట్ల మంత్రి కెటిఆర్ హర్షం

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అధికారులకు అభినందనలు

2లో...

# ఆరోగ్య రక్ష కిట్లు అందేది ఎప్పుడో....?



మొదటి పేజీ తరువాయి...

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో కలిపి సుమారుగా 42 వేల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఇందులో జిల్లాలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కలిపి కిశోర బాలికల విద్యార్థుల సంఖ్య 23 వేల 608 మంది ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న కేజీబీవీ, మోడల్ స్కూల్లో చదువుతున్న విద్యార్థినీలకు ఆరవ తరగతి నుంచి 12వ తరగతి వరకు కిశోర బాలికలకు ఋతు రుమాళ్ళు ఇప్పటి వరకు ప్రభుత్వం అందించలేదు. పేద విద్యార్థినీలు ఆరోగ్యపరమైన ఇబ్బందులతో పాఠశాలలకు దూరం కాకూడదనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఆరోగ్య రక్ష కిట్లు పంపిణీకి విద్యాశాఖ శ్రీకారం చుట్టింది. కిట్టులో టూత్ పేస్ట్, పౌడర్, నూనె, శానిటరీ న్యాప్‌కిన్లు, సబ్బు, వివిధ రకాల 21 వస్తువులు ఉండేలా చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వం ప్రతి మూడు నెలలకు ఒకసారి చొప్పున విద్యార్థినిలకు ఏడాదిలో నాలుగుసార్లు పంపిణీ చేసేవారు. ఉపాధ్యాయుల అంచనా మేరకు ఆరోగ్య రక్ష కిట్లు పంపిణీ అనంతరం కిశోర బాలికల హాజరు శాతం పెరిగినట్లు తేలింది.

**ఉన్నతాధికారులకు నివేదికలు పంపించాం**

**-జిల్లా విద్యాధికారి**

కిశోర బాలికలకు అందిస్తున్న ఆరోగ్య రక్ష కిట్ల పంపిణీ కోసం ఉన్నతాధికారులకు నివేదికలు పంపించాం. విద్యార్థినీల హాజరుశాతం పడిపోకుండా ఉండేందుకు ఆరోగ్యరక్ష కిట్లు దోహదపడతాయని రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్ తెలిపారు.

## రామగుండం బల్దియాపై రాజకీయ నీడలు ???

మొదటి పేజీ తరువాయి...

ఇందులో కాస్త అనుభవం ఉన్న అధికారులు ఉంటే ఇంకా మంచిది. రామగుండం మున్సి పాలిటీలో ఈ మూడు విభాగాలలో అసలే అధికారులు కొరగా ఉన్నప్పుడు ఉన్న వారిని బదిలీ చేయాలని రాష్ట్ర అధికారులకు నివేదికలను పంపిస్తున్నారని అధికారులు, కొందరు ప్రజాప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఉన్న మూడు మున్సి పాలిటీలకు రామగుండం మున్సి పాలిటి కేంద్రంగా ఉన్న ఒక్క టౌన్ ప్లానింగ్ అధికారిపై ప్రజాప్రతినిధుల కన్ను పడింది. ఇక ఆ అధికారి తట్టుకోలేక పోయాడు. వెంటనే మరో జిల్లా కేంద్రానికి బదిలీ అయ్యారు. ఇక తాజాగా ఇంజనీరింగ్ విభాగంలో కూడా అదే తంతు. ఆయన కూడా బదిలీకి అన్ని ఏర్పాట్లు ఇప్పటికే జరిగాయి. ఇక ఆయన బదిలీ నేడో, రేపో కానుంది. రామగుండం మున్సి పాలిటీలో ఇప్పటికే ముఖ్య శాఖలలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. టౌన్ ప్లానింగ్ విభాగంలో మొత్తం 16 మంది అధికారులు ఉండాలి. కానీ ప్రస్తుతం కేవలం ఆరుగురు మాత్రమే పని చేస్తున్నారు. ఆ ఆరుగురిలో అయిదుగురు డిప్యూటేషన్‌పై ఇతర కార్యాలయాల్లో పని చేస్తూ జీతం మాత్రం ఇక్కడ తీసుకుంటున్నారు. అంటే కేవలం ఒకే ఒక్క అధికారి మాత్రం ఇక్కడ పని చేస్తున్నారు. ఇక ఇంజనీరింగ్ విభాగంలో 9 మంది అధికారులు ఉండాలి. కానీ ఇక్కడ ఆరుగురు మాత్రమే పని చేస్తున్నారు. అందులో ముగ్గురు డిప్యూటేషన్‌లో ఉండగా అంటే మన కార్పొరేషన్‌లో ముగ్గురు పని చేస్తున్నారు.

ఇక శానిటేషన్ పరిశుభ్రత విభాగంలో అందులో కూడా10 మంది అధికారులు ఉండాలి కానీ మన దగ్గర కేవలం నలుగురు అధికారులు మాత్రమే పని చేస్తున్నారు. ఇది రామగుండం బల్దియాలో జరుగుతున్న రాజకీయం. మనకు ఉన్న పలుకుబడి ఉపయోగించి మొత్తం అధికారులను తెచ్చుకోవాలి కానీ జరుగుతున్నది అందుకు భిన్నంగా ఉంది. ముఖ్యమైన శాఖలు ఇలా ఉన్నాయి. ఇది మన ప్రగతి.

# తహసీల్దార్ కార్యాలయంలో పెచ్చులూడుతున్న స్లాబ్..!

**-ఆందోళనలో కార్యాలయ సిబ్బంది**



***స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు3 ప్రభాతవార్త :*** స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలోని స్లాబ్ పెచ్చులూడి పడడంతో సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారు. ఎస్‌టీవో కార్యాలయం పక్కన స్లాబుపై నుంచి పెచ్చులూడుతున్నాయి. ముఖ్యంగా అటువైపు మరుగుదొడ్డి ఉండడంతో సిబ్బంది మరుగుదొడ్డికి వెళ్లాలన్నా అవసరాల నిమిత్తం ఎస్‌టీవో కార్యాలయానికి వెళ్లడానికి ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు భయాందోళన చెందుతున్నారు. 37సంవత్సరాల క్రితం నిర్మించిన ఆ భవనం శిథిలావస్థకు చేరుకుంది. వానాకాలం స్లాబ్ కురవడంతో కార్యాలయంలో కూర్చోవాలంటే సిబ్బందికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. విధులలో భాగంగా బదిలీపై ఎందరో తహసీల్దార్లు వచ్చివెళ్లారుగానీ శిథిలావస్థకు చేరుకున్న కార్యాలయం గురించి పట్టించుకున్న వారులేరు. కానీ ఇటీవల బదిలీపై వచినచన తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్ తహసీల్దార్ చాంబర్‌తోపాటు పక్కనున్న గదులను దాతల సహకారంతో కొంతవరకు మరమ్మతులు చేయించి కార్యాలయానికి నూతన శోభ తీసుకవచ్చారు. అదేవిధంగా ప్రస్తుతం ఎస్టీవో కార్యాలయం పక్కన స్లాబ్‌కు పెచ్చులూడి ఎప్పుడు తలమీద పడుతాయో నని సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. శనివారం ఉదయం స్వీపర్ ఫ్లోర్‌ను ఊడ్చి పక్కకు వచ్చిన వెంటనే పెద్దఎత్తున పెచ్చులూడి పడి పెనుప్రమాదం తప్పింది. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని సిబ్బంది కోరుతున్నారు.

**-కలెక్టర్ దృష్టికి తీసుకపోతా..:**

కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకుని పెచ్చులూడిపడుతున్నది వాస్తవమే. ఆర్ అండ్ బి ఏఈని పిలిపించి భవనాన్ని కూల్చివేయాలా లేక మరమ్మతులు చేయించాలా ఏఈ సూచనల మేరకు ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్లి ఆయన ఆదేశాల మేరకు సమస్య పరిష్కారానికి కృషిచేస్తానని స్థానిక తహసీల్దార్ లావుడ్యపూల్‌సింగ్ చౌహాన్ తెలిపారు.

# క్రిస్మస్ పండుగ నిర్వహణకు ప్రతీ నియోజకవర్గానికి రూ.2లక్షలు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** క్రిస్మస్ పండుగ పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నియోజకవర్గానికి రూ. 2లక్షలు, వేయి గిఫ్ట్‌ప్యాకెట్లు పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. జిల్లాలో క్రిస్మస్ పండుగ నిర్వహణను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న గిఫ్ట్ ప్యాకెట్లు పంపిణీ, విందుభోజనం ఏర్పాట్లు చేపట్టాల్సిన ఏర్పాట్లపై ఆర్డీవోలు, తహసీల్దార్లు, వివిధ చర్చిల ఫాస్టర్లతో కోఆర్డినేషన్ కమిటీ సమావేశం శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పండుగను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నందున ప్రతి నియోజకవర్గానికి వేయి గిఫ్ట్‌ప్యాకెట్లు, అలాగే విందు భోజనాల నిమిత్తం నియోజకవర్గానికి రూ.2లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గిఫ్ట్‌ప్యాకెట్లు పంపిణీకి లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలని, ఎంపికలో అనాథలు, వితంతువులు, దివ్యాంగుల కుటుంబాలకు, హెచ్‌ఐవీ ప్రభావిత వ్యక్తులకు, నిరుపేదలకు ప్రాధాన్యత ఇవ్వాలని కమిటీ సభ్యులు సూచించారు. ఎంపిక చేయుటలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కమిటీ సభ్యులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రతి నియోజకవర్గానికి ఒకస్పెషల్ ఆఫీసర్‌ను నియమించినట్లు తెలిపారు. క్రిస్మస్ వేడుకల కమిటీ విందు నిర్వహణ గిఫ్ట్ ప్యాకెట్ల పంపిణీలలో సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సి న చర్యలపై ముందస్తుగా తహసీల్దార్లు చర్చిల ఫాస్టర్లతో సమావేశాలు నిర్వహించుకుని ప్రణాళికలను రూపకల్పన చేసుకోవాలని ఆదేశించారు. పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. క్రిస్మస్ సెలబ్రేషన్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు బ్యాంకు ఖాతాను ప్రారంభించి అకౌంట్ నెంబర్‌ను సమర్పించాలని కలెక్టర్ కమిటీ సభ్యులకు తెలిపారు. నిధులను నేరుగా బ్యాంకు ఖాతాలో జమచేస్తామని తెలిపారు. గిఫ్ట్‌ప్యాకెట్లు పంపిణీలో ప్రోటోకాల్‌ను తప్పకపాటించాలనే నింబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు మధుమోహన్, కృష్ణవేణి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఇస్మాయిల్, వివిధ చర్చిల ఫాస్టర్లు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల
## జిల్లాకు దేశ స్థాయిలో అరుదైన ఘనత

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ)లో భాగంగా స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ 2023 నవంబర్ మాసంలో ఇచ్చిన పారామీటర్ల ఆధారంగా దేశంలోనే మన జిల్లాకు 4 స్టార్ ర్యాకింగ్‌లో మొదటి స్థానం కైవసం చేసుకుంది. అన్ని గ్రామాలను ఒడిఎఫ్ ప్లస్ కేటగిరిలో మోడల్ గ్రామాలుగా డిక్లర్ చేసినందుకు గాను దేశంలోనే రాజన్న సిరిసిల్ల మొదటి స్థానం దక్కించుకుంది.

గృహ స్థాయిలో మరుగుదొడ్ల నిర్మించుకునొ ఉపయోగించడం, అన్ని సంస్థల లోపల మరుగుదొడ్ల వినియోగం, గ్రామాలలో తడి పొడి చెత్త సక్రమ నిర్వహణ, కంపోస్ట్ షెడ్ల వినియోగం, అన్ని గ్రామాలలో పరిశుభ్ర గ్రామాలుగా తీర్చిదిద్దడం, ప్రతి గ్రామంలో పారిశుద్యంకు సంబందించిన వాల్ పెయింటింగ్స్ వేయించడం జరిగింది. మంత్రి కెటిఆర్ మార్గదర్శనంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సాదర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ముఖ్య కార్య నిర్వహణ అధికారి గౌతంరెడ్డి, జిల్లా పంచాయితీ అధికారి రవీందర్, జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి మదన్ మోహాన్ అన్ని మండలాల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారులు అన్ని మండలాల పంచాయతీ అదికారులు, ప్రజాప్రతినిధుల కృషితోనే ఈ అవార్డు వచ్చింది. దేశంలోనే మొదటి స్థానం సాదించిన విషయాన్ని తెలుపుతూ శనివారం కేంద్ర ప్రభుత్వ తాగునీరు, పారిశుద్య మంత్రిత్వ శాఖ (డిడిడబ్ల్యుఎస్) తన ట్విట్టర్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా నంబర్ వన్ అంటూ ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది.

జిల్లాకు మొదట స్థానం దక్కడం పట్ల మంత్రి కెటిఆర్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, సంబందిత అధికారులకు అభినందనలు అంటూ కెటిఆర్ ట్వీట్ చేశారు.

**ఇదే స్పూర్తితో పని చేయాలి...**

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 కింద నవంబర్ మాసంలో 4 స్టార్ కేటగిరీలతో రాజన్న సిరిసిల్ల జిల్లాకు మొదటి స్థానం దక్కడం జిల్లాలోని అందరి కృషి ఫలితమేనని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. మండల, గ్రామ ప్రజా ప్రతినిధులు, డీఆర్‌డిఒ, ఎంపిడిఒలు, ఎంపిఒలు, పంచాయితీ సెక్రటరీలు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, పారిశుద్య సిబ్బంది, కార్మికులందరికి జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు.

# ఎట్టకేళలకు
# ఎన్నికలకు సై

మొదటి పేజీ తరువాయి...

సింగరేణి సంస్థలో గుర్తింపు సంఘంగా కొనసాగుతున్న టిబిజికెఎస్‌తోపాటు అయిదు కేంద్ర కార్మిక సంఘాలు, రెండు విప్లవ కార్మిక సంఘాలు, మరే కార్మిక సంఘం ఉనికిలో ఉన్న సంఘాలకు ఆహ్వానం పంపింది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభించడానికి యాజమాన్యం సంసిద్ధత వ్యక్తం చేస్తున్నారు. కోర్టు ఉత్తర్వుల ప్రకారం మరో రెండు నెలల్లో పూర్తిగా ఎన్నికల ప్రక్రియ ప్రారంభిస్తారు. మొత్తం మీద ఎన్నికల సైరన్ ఊహించని విధంగా మోగినట్లయింది. సింగరేణి కాలరీస్ సంస్థలో ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయన్న విషయంలో కార్మిక సంఘాలు ఎదురు చూస్తున్నారు. గుర్తింపు కాలపరిమితి దాటి కూడా రెండు సంవత్సరాల కాలం దాటడంతో కార్మిక సంఘాలు మాత్రమే కాదు కార్మికులు కూడా ఎన్నికల కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. 2017 అక్టోబర్ 16న సింగరేణి కార్మిక సంఘాలకు గుర్తింపు ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అనుబంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టిబిజికెఎస్) వివిధ డివిజన్లతోపాటు సింగరేణిలో ఓవర్ ఆల్‌గా విజయం సాధించి గుర్తింపు యూనియన్‌గా గెలుపొందారు. గెలుపొందిన తర్వాత కేంద్ర కార్మిక విభాగం అధికారుల నుంచి గుర్తింపు పొందిన సంఘం కాలపరిమితి రెండు సంవత్సరాలుగా నిర్ణయించినట్లు ఒక లేఖ పంపించారు. ఆ లేఖకు స్పందించిన టిబిజికెఎస్ యూనియన్ దాదాపు ఆరు నెలల తర్వాత గుర్తింపు సంఘంగా బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత రెండు సంవత్సరాలకు కాలపరిమితి దాటిందన్న కార్మిక శాఖ అధికారులు, జాతీయ కార్మిక సంఘాలు కూడా ఒత్తిడి తెచ్చారు. గెలిచిన టిబిజికెఎస్ కోర్టును ఆశ్రయించారు. అయినా కూడా టిబిజికెఎస్ గెలిచి నాలుగు సంవత్సరాల పాటు గుర్తింపు సంఘంగా కొనసాగింది. ఇప్పటికీ 2017లో జరిగిన టిబిజికెఎస్ గుర్తింపు సంఘంగా కొనసాగుతుంది. దరిమిలా కార్మిక సంఘాలతోపాటు కార్మికులలో కూడా వ్యతిరేకత ఉంది. రెండు సంవత్సరాల తరువాత కోర్టులో వివాదంతోపాటు గడిచిన రెండు, మూడు సంవత్సరాల కాలంగా దేశంలో ప్రబలిన కరోనా లాంటి మహమ్మారి ప్రభావం కూడా ఎన్నికలు జరగకుండా పరిస్థితులు ఏర్పడ్డాయి.

# ప్రభుత్వం రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలి

### రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కుటుంబాలకు ప్రభుత్వం రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలి -ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బెజ్జంకి అనిల్‌మాదిగ

*మానకొండూర్, ప్రభాతవార్త :*

మానకొండూర్ కేంద్రంలోని రాజీవ్‌నగర్ కాలనీకి వస్తం లక్ష్మీ, కడమంచి రాజమ్మ ఇటీవల కరీంనగర్ వరంగల్ ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ఒక్కొక్క కుటుంబ ానికి ప్రభుత్వం రూ. 25లక్షలు ఎక్స్‌గ్రేసియా అందించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా



కన్వీనర్ బెజ్జంకి అనిల్ మాదిగ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ అనిల్ మాదిగ మాట్లాడుతూ రాజీవ్‌నగర్ కాలనీలోని లచ్చవ్వ, రాజవ్వ ఇసుప సామాను, ప్లాస్టిక్ సేకరించి జీవనోపాధి పొందేవారు. నిజామాబాద్ డిపో ఆర్టీసీ బస్ ఇద్దరు మహిళలపై దూసుకు పోవడంతో అక్కడికక్కడే మృతి చెందడంతో మృతుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని లచ్చవ్వ పిల్లలు ఇద్దరు అనాథలైయ్యారు. మృతుల కుటుంబాలకు, అనాథలైన పిల్లలకు ప్రభుత్వం ఉచిత విద్యను, డబుల్ బెడ్ రూం, 3ఎకరాల భూమి అందించేలా స్థానిక ఎమ్మెల్యే కృషి చేయాలని కోరారు. ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబాల కోసం న్యాయం జరిగేవరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు దండు అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ తుంగ ఆంజనేయులు మాదిగ, మండల నాయకుడు అరపెల్లి క్రాంతి మాదిగ, ఎడవెల్లి శివ మాదిగ, గొనె మల్లయ్య, నూనె సమ్మయ్య, నూనె సంపత్, రాపాక నర్సింగం పాల్గొన్నారు.

## దివ్యాంగులు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

*పెగడపల్లి - ప్రభాతవార్త :*



ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఆమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మేరుగు శ్రీనివాస్ అన్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దివ్యాంగులను అక్కున చేర్చుకొని వారి పట్ల ప్రేమ జాలి చూపించాలన్నారు. దివ్యాంగుల విద్యార్థులు ఉన్నత చదువుల చదివి ఉన్నత స్థితిలో ఉండేలా కృషి చేయాలన్నారు. విద్యార్థులను బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసుదన్ రెడ్డి, విలీన విద్య ఉపాధ్యాయులు లీల, దివ్యాంగుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలి

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో న్యాయవాదులకు సన్మానం

*ప్రభాతవార్త,గంగాధర...*



ప్రజలు చట్టాలపై అవగాహన కలిగిఉండాలని చట్టం దృష్టిలో అందరు సమానులేనని లయన్స్ పిజెడ్‌సి పర్రెం లక్ష్మారెడ్డి,లయన్స్ అధ్యక్షులు గుర్రం బాపురెడ్డి,కోశాధికారి గుడి అనంతరెడ్డి అన్నారు.గంగాధరలో శనివారం న్యాయవాదుల దినోత్సవం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక న్యాయవాదులు గుజ్జుల లక్ష్మారెడ్డి,వైద రామానుజంలను సన్మానించారు. సమాజంలో ఆదర్శంగా నిలువాలంటే చట్ట వ్యతిరేఖ కలాపాలకు పాల్పడవద్దని న్యాయవాదులు సూచించారు. కార్యక్రమంలో లయన్స్ సభ్యులు ఎర్రోజు ప్రసాద్,ఇప్పలపెల్లి శంకరయ్య, ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పెగడపల్లి విద్యార్థుల ఎంపిక

*పెగడపల్లి - ప్రభాతవార్త :*



రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు పెగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కె.యోగేష్, యండి నష్రా విద్యార్థులు ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు రమేష్ తెలిపారు. జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోషియేషన్ అధ్వర్యంలో నిర్వహించిన సెలక్షన్‌లో యోగేష్, నష్రాలు పరుగు పందెంలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 5న హైదరాబాద్‌లో గచ్చిబౌలి స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. ఎంపికైన విద్యార్థులకు సర్పంచ్ మేరుగు శ్రీనివాస్ రూ 3వేయిలు ఆర్థిక సహాయం అందజేశారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు లచ్చయ్య, ఎంపీపీ గోలి శోభ సురేందర్ రెడ్డి, జడ్పీటీసీ కాసుగంటి రాజేందర్ రావు, విద్యాధికారి శ్రీనివాస్, సర్పంచ్ మేరుగు శ్రీనివాస్, ఎంపిటిసీ సభ్యులు బొమ్మెన జమున స్వామి అభినందనలు తెలిపారు.

## సమాజంలో మహిళల పాత్ర కీలకం

*ప్రభాతవార్త,గంగాధర*

సమాజంలో మహిళల పాత్ర అతి కీలకమైనదని కరీంనగర్ సఖీ లక్ష్మి అన్నారు. గంగాధర జెడ్‌పిహెచ్ పాఠశాలలో శనివారం రక్షణ,సంరక్షణ



సమక్షేమ చట్టాలు బాల,బాలికల హింసా నిర్మూలన కార్యక్రమంలో బాగంగా మాట్లాడుతూ విద్యార్థులకు ఎన్నో రకాల చట్టాలు అందుబాటులో ఉన్నా మహిళలపై అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని అన్నారు. గంగాధర సర్పంచ్ మడ్డపెల్లి గంగాధర్ మాట్లాడుతూ ఎలాంటి సమస్య వచ్చినా 181 నెంబర్‌కు ఫోన్ చేయవచ్చని అన్నారు.మహిళా సాధికరతకోసం ఎన్నో రకాల చట్టాలు ఉన్నాయని అన్నారు.ప్రతి ఒక్కరు బాలల,మహిళల చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ,విజయమణి సూపర్‌వైజర్ రమాదేవి,ఐసిపిఎస్ రమేష్,చైల్డ్‌లైన్ భూమేష్,పాఠశాల హెచ్ఎం జూపల్లి తిరుపతిరావు,విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యార్థులు పెద్దలపట్ల గౌరవంగా ఉండాలి

*ప్రభాతవార్త,గంగాధర*

సమాజంలో పెద్దవారిపట్ల మంచి క్రమశిక్షణ గౌరవ మర్యాదలు కలిగిఉండాలని మోటివేషనల్ వక్త రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గంగాధర మండలం నరేంద్ర విద్యాలయంలో 6 నుండి పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం గంగాధర రాజేశం,



గుజ్జుల గోపాల్‌రెడ్డి ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రుల కళలు సాకారం చేయాలని అన్నారు. గురువుల పట్ల,పెద్దల పట్ల మర్యాద వ్యవహరించినప్పుడే మంచి విద్యార్థిగా ఎదుగుతారని అన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు తాళ్ళ అరుణ్,దాదె కరుణాకర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్రగాయాలు

*మంథని రూరల్- ప్రభాతవార్త*



మంథని మండలంలో బిట్టుపల్లి గ్రామ శివారులో శనివారం గుర్తు తెలియని వాహనం ఢీకొని సూరయ్యపల్లి గ్రామినికి చెందిన జంజర్ల స్వామికి తీవ్ర ంగా గాయాలైయ్యాయి. బిట్టుపల్లి శివారులోని ధాన్యం కొనుగోలు కేంద్రానికి వెళ్లి తిరిగి వస్తుండగా గ్రామ శివారులో గుర్తుతెలియని వాహనం ఢీకొనటంతో రోడ్డుపైన పడిపోయాడు. స్వామి తలకు తీవ్రంగా గాయాలు కావటంతో ఆయనను మంథని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేసి పరిస్థితి విషమంగా మారటంతో మెరుగైన చికిత్స కొసం కరీంనగర్‌కు తరలించారు. మంథని ఎస్సై వెంకటేశ్వర్ సంఘటన స్థలాని ్న పరిశీలించి కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ శాఖ దాడులు

### 100లీ బెల్లంపాకం ధ్వంసం, 4లీ గుడుంబా సాధ్వీనం-సీఐ గురువయ్య

*మంథని, డిసెంబర్ 03, ప్రభాతవార్త*



మంథని మండలంలోని గాజులపల్లి గ్రామా శివారులో గుడుంబా స్థావరాలపై మంథని ఎక్సైజ్ సీఐ గురవయ్య ఆధ్వ ర్యంలో దాడులు నిర్వహించి 100లీటర్ల బెల్లంపాకం ధ్వంసం చేసి, 4లీటర్ల గుడుంబాను సాధ్వీనం చేసుకున్నారు. వివరా ల్లోకి వెళ్తితే శనివారం గాజులపల్లి గ్రామ శివారులో గుడుంబా స్థావరాలను నిర్వహిస్తున్నారని వచ్చిన సమాచారంతో మంథని ఎక్సైజ్ సీఐ జి.గురువయ్య ఆధ్వర్యంలో దాడులు నిర్వహించగా గ్రామ శివారులో 100లీటర్ల బెల్లంపాకంను ధ్వంసం చేయడం జరిగిందన్నారు. అదే విధంగా గ్రామంకు చెందిన ఓ వ్యక్తి వద్ద 4లీటర్ల గుండుబాను (నాటుసారాయిని) సాధ్వీనం చేసుకోవడంతో పాటు కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ జి.గురవయ్య తెలిపారు. అదే విధంగా ఎవరైన చట్టవ్యతి నిషేధితమైనవి ఉత్పత్తి చేసే చట్టరీత్యా కేసులు నమోదు చేయడం జరుగుతుందని సీఐ హెచ్చారించారు. ఈ దాడుల్లో జిల్లా డీటీఎఫ్ మంథని ఎక్సైజ్ ఎస్సై సాయిరాం, మంథని ఎక్సైజ్ శాఖ సిబ్బంది సతీష్, శ్రీనివాస్‌లున్నారు.

VAARTHA CLASSIFIEDS

FOR SALE
★ Plot available for sale @ Tirumala Nagar Karimnagar, Area 244Sq Yards. Contact 8886780313, 8639261205.
(Ro.No.41842)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# ప్రజాసమస్యల చర్చలకు ప్రజాప్రతినిధుల గైర్హాజరు

## కోరంలేక సభను వాయిదా వేసిన ఎంపిపి కొత్త వినీత

చిగురుమామిడి, ప్రభాతవార్త

ప్రతి మూడు నెలలకు ఒకసారి జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం శనివారం రోజున జరగాల్సి ఉండగా ప్రతిప్రతినిధుల గైర్హాజర్‌తో కోరం లేక ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి వాయిదా వేసినట్లు ప్రకటించారు. ఈ సభకు ఎంపిడీఓ ఎం నర్సయ్యతో బాటు వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు మాత్రం హాజరయ్యారు. మూడు నెలలకు ఒక సారి గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, సాధించిన అభివృద్ధి పనులు, సాధించాల్సిన పనులు, ప్రజా సమస్యలపై



చర్చలు, తీర్మాణాలు జరగాల్సిన జనరల్ బాడీ సర్పంచ్‌లు, ఎంపిటీసీలు లేక వెల వెల బోయింది. ˇ సమావేశాల్లో ఒక్క ప్రజాప్రతినిధి కూడా హాజరు కానందున వాయిదా పడిన తోలి సర్వసభ్య సమావేశంగా చెప్పుకోవాల్సి వస్తుంది. కారణం తెలియదు కానీ ఒక్క సర్పంచ్ గానీ, ఎంపిటీసీ సభ్యులు గానీ సభకు హజరవ కపోవడం పలు అనుమాలకు తావిస్తుంది. నేటి ఈ సర్వసభ్య సమా వేశానికి 17మంది సర్పంచ్‌లు, 12మంది ఎంపిటీసీ సభ్యులు హాజరు కావాల్సి ఉండగా ఒక్కరు కూడా హాజరవకపోవడం పలు రాజకీయ చర్చలకు ఆజ్యం పోసినట్లు అయింది. వ్యక్తిగత పనుల వలన హాజరు కాలేక పోయారా ? లేదా ఏదైన రాజకీయ కోణం దాగి ఉందా అనే అనుమానాన్ని మండల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

## మహిళ చైత్యన సదస్సులను విజయవంతం చేయాలి

రామగిరి, డిసెంబర్ 03, ప్రభాతవార్త



సావిత్రిబాయిపూలే 192వ జన్మదినాన్ని పురస్కరించుకొని పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో రామగిరి మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించే మహిళ చైత్యన సదస్సులను విజయవంతం చేయాలని టీఆర్ఎస్ మహిళ మండల నాయకులు శనివారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సాయిరాం గార్డెన్‌లో మండల అధ్యక్షులు శెంకేషి రవీందర్ ఆధ్వర్యంలో మహిళలతో నిర్వహించిన మహిళ చైత్యన సదస్సు సన్నాక సమావేశంలో పాల్గోన్న టీఆర్ఎస్ మండల అధ్యక్షురాలు భూక్యా ఆశాకుమారి మాట్లాడుతూ సావిత్రిబాయిపూలే 192వ జన్మదినం పురస్కరించుకొని జిల్లా పరిషత్తు చైర్మెన్ పుట్ట మధుకర్ తల్లి పేరుతో స్థాపించిన పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రుస్టు ఆధ్వర్యంలో రామగిరి మండలంలోని సుందిల్ల, చందనాపూర్, పెద్దంపేట్, లొక్కకేసారం, కల్వచర్ల, పన్నూరు, నాగేపల్లి, నవాబ్‌పేట్, ఆదివారంపేట్, రత్నాపూర్, తదితర గ్రామాల్లో నిర్వహిస్తున్న మహిళ చైత్యన సదస్సు సన్నాక సమావేశాలను జనవరి 3వరకు షెడ్యూల్ ప్రకారం ఆయా గ్రామాల్లో నిర్వహించడంకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశాలకు పెద్దఎత్తున మహిళలు పాల్గోన్ని విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మహిళ నాయకులు తదితరులున్నారు.

## ఉద్యమ అమరవీరుడు శ్రీకాంతచారి కాసోజు వర్ధంతి వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



తెలంగాణ మలిదశ పోరాటంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతచారి 13వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ యువజన సంఘ రాష్ట్ర కార్యదర్శి శికారీ గోపికృష్ణ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేస ఘన నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణకు అహర్నిశలు కృషి చేసిన యువకెరటం మహనీయుడు శ్రీకాంతచారి ప్రాణాలర్పించాడన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం ప్రాణత్యాగం చేసి అమరుడైన శ్రీకాంతచారి తెలంగాణ ప్రజలందరి గుండెల్లో చిర్మణీయులుగా నిలిచిపోయాడన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి తుమ్మనపల్లి రాజేంద్రప్రసాద్ , బెజ్జారపు ప్రవీణ్‌కుమార్, వాసాల వినయ్, భూమారెడ్డి, సాయిరాం, రాజగణేష్, సతీష్, శ్రీనివాస్, వేణు, నవీన్, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, అనీల్, నవీన్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకారులకు సబ్సిడి రుణాలు మంజూరు చేయాలి

రామడుగు ప్రభాతవార్త:



ప్రత్యేకతెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన విశ్వబ్రాహ్మణులకు సబ్సిడితో కూడిన రుణాలను మంజూరు చేయాలని కోరుతూ శనివారం తహసీల్దార్ రాజ్‌కుమార్‌కు కార్యాలయంలో సంఘం నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కార్పోరేట్ జ్యువెలరీ వ్యవస్థ ఎక్కువైందని దీంతో చేతి వృత్తులపై ఆదారపడిన స్వర్ణకారుల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. హిందు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబమైన మంగళసూత్రం పుస్తె మట్టెలు స్వర్ణకారులే తయారు చేసే విధంగా ప్రత్యేక జిఒ తీయాలని వారు కోరారు. చేతి వృత్తులపై ఆదారపడిన స్వర్ణకారులకు పనులు దొరకకపోవడంతో మనోవేదనకు గురై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అలాంటి వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అద్యక్షులు కుమారస్వామి, శంకరాచారి, రాజేందర్, బ్రహ్మానందం, తదితరులు పాల్గోన్నారు.

## శ్రీఅరుణదోయ డిగ్రీ కళాశాలలో స్వాగతోత్సవ వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీఅరుణోదయ డిగ్రీ కళాశాలలో రెండవ సంవత్సర విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగతోత్సవ వేడుకలను స్థానిక పిబి. గార్డెన్ స్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్‌కుమార్, ప్రిన్సిపాల్ నవీన్‌కుమార్‌లు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి, మంచి ఉద్యోగాలు సాధించాలన్నారు. కాగా కళాశాల నుండి గత సంవత్సరం మల్లినేషనల్ కంపెనీలో ఉద్యోగం సాధించినటువంటి విద్యార్థులను ఘనంగా సన్మానించారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతీక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో కేరళ హైస్కూల్ కరస్పాండెంట్ ఎంఎ.బారీ, డైరెక్టర్ కొత్త రాజు, ఉపన్యాసకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త

## శ్రీకాంతచారి బలిదానంతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు

రామడుగు ప్రభాతవార్త:



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కాసోజు శ్రీకాంతచారి చేసిన బలిదానం మూలంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని మండల విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర తొలి అమరుడు శ్రీకాంతచారి వర్ధంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలో వారు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాసోజు శ్రీకాంతచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో శ్రీకాంతచారి తోపాటు మరో 28 మంది విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు క్రియశిలక పాత్ర పోషించి మరణించారని గుర్తు చేశారు. అయినప్పటికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ కులస్తులను విస్మరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామడుగు మాజీ సర్పంచ్‌పంజాల జగన్‌మోహన్‌గౌడ్, ఉపసర్పంచ్ వడ్లూరిరాజేందర్, విశ్వబ్రాహ్మణ సంఘం అద్యక్షులు కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, బాలా గౌడ్, చంద్రమోహన్, ఆంజనేయులు,పాల్గోన్నారు.

## స్వర్ణకారుల సమస్యలు పరిష్కరించాలని వినతి

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రాల ఆదేశా మేరకు కార్పోరేట్ జ్యువెల్లర్స్ వ్యతిరేకంగా జరుగుతున్న రాష్ట్ర వ్యాప్త స్వర్ణకారుల బంద్‌లో భాగంగా కోరుట్ల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో శనివారం బంద్ పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వర్ణకారుల సమస్యలు పరిష్కరించాలన్నారు. సుమారు శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయం నుండి సుమారు 2వందల మంది స్వర్ణకారులు ర్యాలీగా వచ్చి ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. అమరవీరుడు కాసోజు శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం కార్యదర్శి పబ్బోజి లక్ష్మీనారాయణ, సంఘ అధ్యక్షుడు ఇందూరి ప్రసాద్, కార్యదర్శి చందు, నాయకులు శ్రీనివాస్, రమేష్, కరుణాకర్, రాజు, ఇందూరి సత్యం, ప్రశార్, లవన్, సురేష్, రంజిత్, ఆంజనేయులు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకు మైక్‌సెట్ స్పారింగ్ కిట్‌ల అందజేత

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

మెట్‌పల్లి జెకె.ఎస్.జపాన్ కరాటే షోటో ఫెడరేషన్ సంస్థ విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో బంగారు పథకాలు గెలుపొందిన విద్యార్థులకు సరైన కిట్స్ లేకపోవడంతో చాలా వరకు టోర్నమెంట్‌లలో ఇతరుల దగ్గర నుండి తీసుకుని పోటీలలో పాల్గొనాల్సిన పరిస్థితి ఉన్నందున విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ కలిసి కరాటే క్లాస్‌కి సంబంధించిన ఎక్విప్‌మెంట్స్, మైక్‌సెట్, స్పారింగ్ చెస్ట్ గార్డ్ స్, హెడ్గాడ్స్ లాంటి ఎక్విప్‌మెంట్స్ స్పాన్సర్ చేశారాని జిల్లా చీఫ్ ఇన్స్‌పెక్టర్ పసునూరి అవినాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యోదయ హై స్కూల్ ప్రిన్సిపాల్ అరుణ్‌కుమార్, కరాటే విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# స్వచ్ఛ సర్వేక్షణ్ దేశంలో జిల్లాకు మొదటి స్థానం



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

రాజన్న సిరిసిల్ల జిల్లా స్వచ్ఛ సరేక్షణ్‌లో దేశంలోనే మొదటి స్థానం దక్కినందుకు శనివారం క్యాంప్ కార్యాలయంలో జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్ 2023కింద నవంబర్ మాసంలో 4 స్టార్ కేటగిరిలో రాజన్న సిరిసిల్ల జిల్ల మొదటి స్థానంలో నిలవడానికి కృషి చేసిన అధికారులకు, ప్రజలకు, ప్రజ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సాధించుకున్న తరువాత ప్రతి గ్రామపంచాయితిలకు అభివృద్ధి కోసం నిధులు, ట్రాక్టర్‌లు అందించుకోవడం జరిగిందన్నారు. అన్ని గ్రామల అభివృద్ధి ధ్యేయంగా సకాల సౌకార్యలు కల్పిస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్‌టైల్ చైర్మన్ గూడురి ప్రవిణ్, రైతుబందు సమితి అధ్యక్షుడు గడ్డం నర్సయ్య, జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, టిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, ప్రధాన కార్యదర్శి మాన్య రవి, న్యాలకొండ ఆరుణ, బొల్లి రాంమోహన్, దార్నం లక్ష్మినారయణ, ఎంపిపి చంద్రయ్య, బండ నర్సయ్య, సత్తర్,

## విద్యార్థులు అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి

చొప్పదండి ప్రభాతవార్త:



విద్యార్థులు అబ్దుల్‌కలాంను ఆదర్శంగా తీసుకుంటే జీవితంలో ఆదర్శంగా సమాజంలో నిలుస్తారని శాసన సభ్యులు సుంకె రవిశంకర్, ఎమ్మెల్సీ నరోత్తమరెడ్డి, జిల్లా కలెక్టర్ ఆర్‌వి కర్ణన్, జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని రుక్మాపూర్‌లోని సైనిక్ శిక్షణ పాఠశాలలో జవహర్‌లాల్ నెహ్రూ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంబించి మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గంలోని రుక్మాపూర్ సైనిక్ శిక్షణ పాఠశాలలో జిల్లా స్థాయిలో వైజ్ఞానిక ప్రదర్శన రెండవసారి నిర్వహించడం ఆనందంగా ఉందని అన్నారు. జిల్లా నుండి వచ్చిన విద్యార్థులతో సైనిక్ శిక్షణ పాఠశాలలో సైన్స్ పండగలా ఉందని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి దేశ సంపద అని పేర్కొన్నారు. తెలంగాణ రాకముందు ప్రభుత్వాలువిద్యార్థులను పట్టించుకోలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిలుక రవీందర్, సర్పంచ్ చిలుక లింగయ్య, మార్కెట్ కమిటి చైర్మెన్ గడ్డం చుక్కారెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ చీకట్ల రాజశేఖర్, సింగిల్ విండో చైర్మెన్ వెల్మ మల్లారెడ్డి, మండల తహసీల్దార్ అంబటి రజిత, ఎంపిడిఒ స్వరూప, మండల విద్యాదికారి అంబటి వేణుకుమార్, కొండగట్టు డైరెక్టర్ గన్ను శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ లింగయ్య, వెల్మ శ్రీనివాస్ రెడ్డి, మారం యువరాజ్, తాళ్లపల్లి శ్రీని వాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలను పలువురిని ఆకట్టుకున్నాయి.

## పాత్రికేయుడుని పరామర్శించిన ఎమ్మెల్యే రసమయి

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూర్ మండలంలోని ఒదిన పత్రికలో పాత్రికేయుడుగా పనిచేస్తున్న అన్నలదాసు భూమయ్య తల్లీ ఇటీవల మృతిచెందారు. శనివారం రాష్ట్ర సాంస్కృతిక సారధిచైర్మన్ మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పాత్రికేయుడిని, బాధిత కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, గ్రామ ఉపసర్పంచ్ నెల్లి మురళి, టీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు పిట్టల మధు, టీఆర్‌ఎస్ నాయకుడు నెల్లి శంకర్ ఉన్నారు.

## విద్యుత్ ప్రమాదంలో బిడీల దుకాణం దగ్ధం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని బిడీల కంపెనీ శనివారం షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. బిడీల కంపెనీ నిర్వహకుడు మార్గం నారాయణ తెలిపిన వివరాల ప్రకారం విశ్వబ్రహ్మణ సంఘ భవనంలో బిడీల కంపెనీని అద్దెకు నిర్వహిస్తున్న నారాయణ ఈ క్రమంలో బిడీల దుకాణంలో తునికాకుతో కూడిన మూడు గోనె సంచులు, రూ.5వేల బిడీలు విద్యుత్ ప్రమాదంలో కాలీ బూడిదయ్యాయి. కాగా గదికి సంబంధించిన తలుపులు పూర్తిగా కాలిపోయాయని తెలిపారు. షార్ట్ సర్క్యూట్‌తో తునికాకు, బిడీలతో పాటు కాలిపోయిన తలుపుల విలువతో కలిపి రూ.60వేల వరకు నష్టం వాటిల్లినట్లు కంపెనీ నిర్వహకుడు మార్గం నారాయణ, విశ్వబ్రహ్మణ సంఘం అధ్యక్షుడు ఎల్ది నడ్పి గంగారాం

## స్వర్ణకారులకు చేయూతనందించాలి

చొప్పదండి ప్రభాతవార్త:

కార్పోరేట్ జువేలర్ షాపుల వల్ల స్వర్ణకారులు ఉపాధిని కోల్పోతున్నారని ప్రభుత్వం వారికి చేయూతనందించాలని విశ్వబ్రాహ్మణ, స్వర్ణకారుల సంఘం అద్యక్షులు పాలోజు రామానుజచారి. ప్రధాన కార్యదర్శి కట్ట శివరామకృష్ణ అన్నారు. ఈ మేరకు మండల తహసీల్దార్‌కు వినతి పత్రం



అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విశ్వబ్రహ్మణ స్వర్ణకారులకు రాష్ట్రం ఏర్పాడ్డ తర్వాత కూడా అన్యాయమే జరుగుతుందని అవేదన చెందారు. బంగారం పనులు తక్కువ కావడంతో గత రెండు నెలల కాలంలో సుమారు ఐదు కుటుంబాలు ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ మండల స్వర్ణకారులు పాల్గొన్నారు.

## కేంద్ర సంఘంలో ముగ్గురికి అవకాశం

జగిత్యాల టౌన్, ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా నుండి కేంద్ర సంఘంలో ముగ్గురికి అవకాశం తెలంగాణ నాన్ గెజిటెడ్ వెటర్నరియన్ అసోసియేషన్ రాష్ట్ర స్థాయి సంఘంలో ఇటీవల ఎన్నికలు జరిగాయి. ఎన్నికల యందు ముగ్గరికి అవకాశం లభించింది. సెంట్రల్ అసోసియేషన్ ఉపాధ్యాక్షులుగా ఏం. ఆనందం జాయింట్ సెక్రటరీగా ఏ రవీంధర్ ఆఫీస్ సెక్రటరీగా రాజ్‌కుమార్, రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శులు చేతుల మీదుగా నియామకం పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అసోసియేషన్ తరపున అధ్యక్షులు కందుకూరి పూర్ణచందర్ కార్యదర్శి నాగేంధర్‌రెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు.

## జ్యోతిష్మతిలో సిల్వర్ జూబ్లీ వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

డిసెంబర్ 3న మండలంలోని ఎల్ఎండి కాలనీలో గల జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెఎన్‌టియు వైస్ ఛాన్సిలర్ డాక్టర్ కట్ట నర్సింహా రెడ్డి జ్యోతి ప్రజల్వన చేసి మాట్లాడుతూ... జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కళాశాల 25 వసంతాలు పూర్తి చేసుకుని సిల్వర్ జూబ్లీ వేడుకలు జరుపుకోవడం చాలా తయారు చేసి వారిని ఉన్నత శిఖరాలకు చేర్చిన జువ్వాడీ సాగర్ రావు కి వారు రుణపడి ఉంటారని, అలాగే కళాశాలను అటానమస్‌గా రావడానికి వారి కృషి ఎనలేనిదని అభినందించారు. అనంతరం కళాశాల సావనీర్‌ను వారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. విద్యార్థులు చేసిన డాన్స్, నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మలిదశ తెలంగాణ సాధనోద్యమ తొలి అమరుడు శ్రీకాంతచారి

**- పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్**

ముత్తారం, ప్రభాతవార్త.



మలిదశ తెలంగాణ సాధనోద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతచారి అని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. తెలంగాణ అమరుడు శ్రీకాంత చారి వర్ధంతిని శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత చారి చిత్ర పటానికి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నూనె కుమార్, నాయకులు అలువోజు రవీందర్, నాంసాని సమ్మయ్య, శ్రీనివాస్, చంద్రమౌళి, ఒడెలు తదితరులున్నారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన అంగన్వాడీ సూపర్వైజర్లు

జగిత్యాల రూరల్, ప్రభాతవార్త :



జగిత్యాల నియోజకవర్గానికి చెందిన గ్రేడ్-2 అంగన్వాడీ సూపర్వైజర్లుగా పదోన్నతి పొందగా శనివారం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేయగా శుభాకాంక్షలు తెలిపి అభినందించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో పదోన్నతి పొందిన సూపర్వైజర్లు శైలజ, నీలిమ, లావణ్య, భాగ్యలక్ష్మి, నిర్మల, శాహనాజ్ పర్వీన్, రాధ, మంజూల, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:

తెలంగాణ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మండల వనరుల కేంద్రం వీణవంక నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ... దివ్యాంగ పిల్లలు విద్యలోను, అన్ని రంగాలలో ముందు ఉండాలని, వారికి సమాన అవకాశాలు కలవని వారు సూచించారు. అనంతరం క్రీడా పోటీలు నిర్వహించి వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో విడపు శ్రీనివాస్, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పులి అశోక్ రెడ్డి, వేణుగోపాల్, నాగిరెడ్డి, ఐఈఆర్పీలు ముత్యాల రాజ్‌కుమార్, శ్రీనివాస రాజు, రవి, సిఆర్పీలు, ఎంఆర్పీ, సిబ్బంది పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

## భగవతి స్కూల్‌లో గీతా జయంతి వేడుకలు

కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:



గీతా జయంతి వేడుకలు భగవతి స్కూల్‌లో ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల కోఆర్డినేటర్ కళావతి తెలిపారు.శనివారం నగరంలోని భగవతి స్కూల్‌లో గీతా జయంతిని పురస్కరించుకొని భగవద్గీత శ్లోకాలను విద్యార్థులు పఠించారు.ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ఒక గ్రంథానికి జాతీయ వేడుకలను నిర్వహించుకునే ఘనత కేవలం భగవద్గీతకే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి సేవాదళం సభ్యులకు గుర్తింపు కార్డుల పంపిణి

చొప్పదండి ప్రభాతవార్త:



జ్ఞాన సరస్వతి ఆలయంలో సేవలను అందించేందుకు ఏర్పాటు చేసిన జ్ఞాన సరస్వతి సేవాదళం సభ్యులకు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ మేరకు పట్టణంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో 200 మంంది సేవాదళం సభ్యులకు జ్ఞాన సరస్వతి ఆలయ నిర్వహణ కమిటి సభ్యులు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్బంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ డిసెంబర్ 6 నుండి 9వరకు జ్ఞాన సరస్వతి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలను నిర్వహిస్తున్నామని అన్నారు. భక్తులు అదిక సంఖ్యలో పాల్గోని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ప్రతిష్ట సందర్బంగా జ్ఞాన సరస్వతి సేవాధళం సభ్యులు అందించే సేవలు ఘనంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, సంబోజి శేఖర్, పుల్యాల లక్ష్మారెడ్డి, తిప్పర్తి శ్రీనివాస్, కునమల్ల దేవానంద్, మొలుమురి రమేష్, కుర్మచలం రత్నాకర్ తదితరులు పాల్గోన్నారు.

## డ్రైవర్లుకు స్కిల్డ్ వేతనాలందించాలి-ఆకుల

రామగిరి, డిసెంబర్ 03, ప్రభాతవార్త

మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలోని ఎస్ అండ్ పిసిలోని



కాంట్రాక్టు డ్రైవర్లకు అక్టోబర్ నుంచి స్కిల్డ్ వేతనాలు అందించాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న శనివారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3లోని ఏరియాలోని ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ విభాగంలో కాంట్రాక్టు డ్రైవర్లుగా పని చేస్తున్న డ్రైవర్లకు అక్టోబర్ నెల నుంచి స్కిల్డ్ వేతనాలు అందించడంతో పాటు ఏరియాల్స్‌ను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సీనియర్ సెక్యూరిటీ అధికారి ఇనుగాల లక్ష్మినారాయణకు వినతి పత్రంను అందించారు ఆయన వేంట డ్రైవర్లు శంకర్, నగేష్, సంతోష్, సాగర్ తదితరులున్నారు.

# మహాధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలి

చొప్పదండి ప్రభాతవార్త:

పిసిసి అద్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు రైతు సమస్యల పరిష్కారం కోసం ఈ నెల5న చలో కలెక్టరేట్ పేరిట జరుగుతున్న మహదర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి రాగానే ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామిని ఇప్పటివరకు నేరవేర్చలేదని వారికి బ్యాంకులలో రుణాలు పుట్టక ప్రైవేటు వ్యక్తుల నుంచి అప్పులు తీసుకుని చాలా ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని అన్నారు.



ధరణి పోర్టల్ వల్ల చాలా సమస్యలు ఏర్పడ్డాయని వెంటనే ధరణి పోర్టల్ రద్దు చేసి నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని కోరారు. పరిపాలనను నిరసిస్తూ ఈ నెల 5 న కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట చెపట్టనున్న ధర్నా కార్యక్రమానికి మండలం నుండి పెద్ద ఎత్తున రైతులు, రైతు కూలీలు, అన్ని వర్గాల ప్రజలతోపాటు కాంగ్రెస్ శ్రేణులు తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అద్యక్షులు ముద్దం తిరుపతి, నాయకులు పెరుమాండ్ల గంగయ్య, మావురపు రాములు, సోమిడి శ్రీనివాస్, బండారి ఆంజనేయులు, బండారి సంపత్, బండారి దేవేందర్, ఈసారపు అజయ్, గడ్డల వేణు, కట్టేకోల అరుణ్, బండారా రాకేష్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, మేడి శంబయ్య, పాల్గోన్నారు.

## స్వర్ణకారుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి

### -మెట్‌పల్లి సబ్‌కలెక్టర్, తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసనలు తెలిపి వినతి పత్రం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

స్వర్ణకారుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని మెట్‌పల్లి పట్టణంలోని స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో శనివారం దుకాణాలు సంపూర్ణంగా బంద్ పాటించి, సబ్‌కలెక్టర్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఇరు కార్యాలయాల ముందు నిరసనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘాల ఆదేశాల మేరకు స్వర్ణకారులు దుకాణాలు పూర్తిగా బంద్ పాటించి ర్యాలీగా వెళ్ళి ఆర్డీఒ, తహసీల్దార్‌లకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ జువెల్లర్స్ షాపులు వస్తున్న తరుణంలో స్వర్ణకారులు ఉపాధి లేక, కులవృత్తులను కోల్పోతున్న సందర్భంగా పనులు లేక స్వర్ణకారులు ఆత్మహాత్యలకు పాల్పడుతున్నారాని తెలిపారు. ఇంత వరకు 600మంది స్వర్ణకారులు ఉపాధి లేక ఆత్మహాత్యలకు పాల్పడ్డారాని ప్రభుత్వం వెంటనే స్వర్ణకారులను ఆదుకొని కార్పొరేట్ జువెల్లర్‌లను కట్టడి చేయాలని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్వర్ణకారులు పట్టణంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షుడు నాంపల్లి సింహాద్రి, ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు ప్రవీణ్, వ్యాపార బులియన్ సంఘం అధ్యక్షుడు మహేష్, నాంపల్లి పెద్ద శ్రీనివాస్, బెజ్జారపు మురళి, తిరుమలచారి, నాంపల్లి సంజీవ్, సురేష్, నవీన్, కలిగోట లక్ష్మణ్, నాగరాజు, ఇల్లెందుల శ్రీనివాస్, కార్మిక సంఘం సభ్యులు సతీస్, హరీష్, కృష్ణ, నాంపల్లి సంజీవ్, తునికి ఆనంద్, శ్రీధర్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## సరదాల పేరిట జీవితాలను నాశనం చేసుకోవద్దు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

ఇంటర్ విద్యార్థులు ఈ వయసులో సరదాల పేరిట జీవితాలను నాశనం చేసుకోవద్దని, ప్రణాళిక బద్దంగా చదువుకుని ఉన్నతమైన ఫలితాలు సాధించాలని విద్యార్థులనుద్దేశించి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.వెంకటేశ్వర్‌రావు తెలిపారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ కళాశాలో ద్వితీయ సంవత్సర విద్యార్థులు ప్రథమ సం.ర విద్యార్థులకు స్వాగతం పలుకుతూ సీనియర్ విద్యార్థులు ప్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రిటైర్డ్ ఇబ్రహీంపట్నం కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మినారాయణ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాదిస్తారాని సూచించారు. కాగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఆలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపన్యాసకులు కొక్కుల గంగాధర్, శ్రీనివాస్, జగపతి, శ్రీనివాస్, హెచ్ఎం శ్రీనివాస్, గణేష్, మహేశ్వరి, ప్రతిభ, ఝాన్సీ, మంజుల, నాగేశ్వర్, జ్ఞానేశ్వర్, రాజన్న, రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి నూతన సిఐకి టిఆర్ఎస్ నాయకుల ఘన సన్మానం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి నూతన సిఐగా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన లక్ష్మినారాయణను ఆయన కార్యాలయంలో శనివారం జగ్గాసాగర్ మాజీ ఎంపిటిసి పుల్ల జగన్‌గౌడ్, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం రాజారెడ్డి, మండల బిసి సెల్ కార్యదర్శి మెండె రమేష్‌లు శనివారం శాలువతో ఘనంగా సన్మానించారు.

## తెలంగాణ మలిదశ ఉద్యమ అమరవీరుడు శ్రీకాంతాచారికి ఘన నివాళులు

మెట్‌పల్లి / ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

తెలంగాణ మలిదశ ఉద్యమ అమరవీరుడు శ్రీకాంతాచారి 13వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాల వేసి శనివారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రీకాంతాచారి లాంటి ఎంతో మంది యువకుల బలిదానాలతో సాధించుకున్న రాష్టం తెలంగాణ రాష్టం అని తెలంగాణ పోరాటానికి ఆయన చేసిన ప్రాణ త్యాగమే ఈరోజు తెలంగాణ వచ్చిందన్నారు. తెలంగాణలో ప్రతి పౌరుడు, ప్రతి ఒక్కరు శ్రీకాంతాచారి పోరాటం, త్యాగం గుర్తు చేసుకుంటారాని, తెలంగాణ వచ్చాక వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదరించకపోవడం శోచనీయమని ప్రభుత్వం అన్ని విధాల వారి కుటుంబాన్ని అదుకుని శ్రీకాంతాచారి విగ్రహాన్ని మెట్‌పల్లిలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షుడు క్షుడు నాంపల్లి సింహాద్రి, ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు ప్రవీణ్, వ్యాపార బులియన్ సంఘం అధ్యక్షుడు మహేష్, నాంపల్లి పెద్ద శ్రీనివాస్, బెజ్జారపు మురళి, తిరుమలచారి, నాంపల్లి సంజీవ్, సురేష్, నవీన్, కలిగోట లక్ష్మణ్, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నంలో...**

తెలంగాణ మలిదశ ఉద్యమ అమరవీరుడు శ్రీకాంతాచారి 13వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని తెలంగాణ జనసమితి పార్టీ ఆధ్వర్యలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి నియోజకవర్గ ఇంచార్జి కంతి మోహన్‌రెడ్డి శనివారం పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుడు శ్రీకాంతాచారి కలగన్న సామాజిక తెలంగాణ కొరకు యువత నడుం బిగించాలని, త్యాగాలు ఒకరివి, బోగాలు ఒకరివి అన్నట్లుగా దొరల పాలనలో ఉందని తెలిపారు.

## ముస్లిం కమ్యూనిటి అభివృద్ధికి కృషి చేస్తా

### -ముస్లిం కమిటి పట్టణాధ్యక్షుడు పాషా

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

ముస్లిం కమ్యూనిటి అభివృద్ధికి కృషి చేస్తానని, ఏ సమయంలో అయినా సరే ప్రతి పనికి ముందుండి సహాయం అందజేస్తానని సెంట్రల్ ముస్లిం కమిటి పట్టణాద్యక్షుడు మహ్మద్ ఖుతుబోద్దిన్ పాషా తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన ముస్లిం కమిటి ఎన్నికలలో తనపై నమ్మకంతో అత్యధింకగా ఓట్లు వేసి తన గెలుపుకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ ముస్లిం, మైనార్టీల అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నారాని, ముస్లిం అభివృద్ధి కోసం పోరాటం చేస్తానని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న షాధీఖానా, ఉర్దూ మీడియం పాఠశాల భవన నిర్మాణం, ముస్లిం స్మశాన వాటిక, మసీద్‌ల అభివృద్ధికి ప్రత్యేక నిధుల కోసం పోరాటం చేస్తానని తెలిపారు.

## పాఠశాల విద్యార్థులకు ఉచిత బ్యాంక్ ఖాతాల పంపిణీ

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మండలంలోని చిట్టాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వెంపేట కెనరా బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ శ్వేత ఆధ్వర్యంలో శనివారం ఉచిత ఖాతాలు తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనాభ్యసించే విద్యార్థులకు ఉపకార వేతనాల నిమిత్తం జీరో బాలెన్స్ ఖాతాలను అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయికుమార్, హెచ్ఎం శ్రీనివాస్, సామాజిక కార్యకర్త విష్ణువర్ధన్ రాజు, సురేంధర్, రాజయ్య, ఉపాధ్యాయులు భాస్కర్, మురళిలు పాల్గొన్నారు.

# ఉపాధి కోల్పోతున్న స్వర్ణకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

## - ఆర్డీవోకు వినతిపత్రం అందించిన స్వర్ణకారులు

మంథని - ప్రభాతవార్త

కార్పోరేట్ జ్యూవెలర్స్ మూలంగా స్వర్ణకారులు ఉపాధిని కొల్పోతున్నారని అప్పుల భాదలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని రాష్ట్ర ప్రభుత్వ స్వర్ణ కారులకు అండగా నిలిచి ఆదుకోవాలని కోరుతూ మంథని స్వర్ణకారసంఘం ఆధ్వర్యంలో శనివారం ఆర్డీవో వీరబ్రహ్మాచారికి వినతి పత్రం అందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో విశ్వబ్రా హ్మణులు సర్ణకారులు ముఖ్యభూమికను పోషించారని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాత కూడా ఇంకా అన్యాయం జరుగుతుందన్నారు. స్వర ్ణకారుల మనుగడలను దెబ్బతీసే విధంగా కార్పొరేట్ తరహాలో నూతనంగా జ్యూవెలరీ షాపులను ఏర్పడుతు



న్నాయని దీనితో ఆనాదిగా కులవృత్తులను నమ్ముకుని అదే వృత్తిపైన ఆధారపడ్డ స్వర్ణకార కుటుంబాలు పనులు కరువై ఆత్మహత్యలు చేసుకునే పరిస్తితి ఏర్పడిందన్నారు. బంగారం పనులు తక్కువ కావటంతో గత రెండు నెలల నుండి రాష్ట్రలంలో 5 స్వర్ణకార కుటుంబాలు ఆత్మహత్యలకు పాల్పడ్డాయన్నారు. పరిస్తితి రాష్ట్రంలో ఇదేవిధంగా ఉంటే అనేక స్వర్ణకార కుటుంబాలు బలవన్మరణాలకు పాల్పడే అవకాశాలు ఉంటాయన్నారు. జ్యూవెలరీ దుకాణాల్లో సంప్రదాయ బద్దంగా తయారు చేసే మంగళ సూత్రాలు, మట్టెలు, ప్రతనం అమ్మకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అద్యక్షుడు గుండోజు ప్రవీణ్‌కుమార్, ప్రధానకార్యదర్శి సిరికొండ నాగన్న, సీనియర్ సభ్యులు పూసాల బాలాజీ, వంగల తిరుమలేశ్, మోదు పురం విజయ్‌కుమార్, కొము రోజు వేణు. గన్నేరువరం లచ్చన్న, రామూర్తి, తోరత్ ప్రవీణ్,సిరికొండ శ్రీనివాస్, లక్ష్మణ్, నాగేశ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# దివ్యాంగులు అన్నిరంగాల్లో రాణించాలి-ఎస్ఓటూ రఘుపతి

రామగిరి, డిసెంబర్ 03, ప్రభాతవార్త



దివ్యాంగులు అన్నిరంగాల్లో రాణించాలని ఆర్జీ3 ఎస్ఓటూ జీయం గుంజపడుగు రఘుపతి శనివారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకొని రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3. ఏపిఎల వర్క్ పీపుల్ సోర్ట్స్ అండ్ గేమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సిఈఆర్ క్లబ్‌లో మనోచైతన్య వృత్తి శిక్షణలోని పిల్లలకి సభ్యులు నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా దివ్యాంగా పిల్లలకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ సందర్బంగా పాల్గొన్న దివ్యాంగులైనా పిల్లల్లో ఉత్సహం నింపడంలో భాగంగా, వారిలో ఆత్మసైర్థం పెపొందిచడంకు ఈ కార్యక్రమం దోహదపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ జీయం కమిటీ సభ్యులు దేవ శ్రీనివాస్, అధికారుల సంఘం ప్రతినిధి నాగేశ్వర్‌రావు, పర్సనల్ డిజియం విలాస్ శ్రీనివాస్ పొద్దార్, సీనియర్ సెక్యూరిటీ అధికారి ఇనుగాల లక్ష్మినారాయణ, వర్క్ పీపుల్ సోర్ట్స్ అండ్ గేమ్ గౌరవ అధ్యక్షులు నాగేశ్వర్‌రావు, నాయకులు మనోచైతన్య నిర్వాహకులు కృష్ణ కుమార్, సోర్ట్స్ కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, సేవ సభ్యులు మల్లేశ్వరి, ఆస్మ రాధిక, దివ్యాంగ పిల్లలు తదితరులున్నారు.

# ఆలయా నిర్మాణంకు విరాళం

రామగిరి, డిసెంబర్ 03, ప్రభాతవార్త



మండలంలోని నాగేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మింస్తున్న శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయా నిర్మాణంకు దాతలు తోట నారాయణ, వెంకటేశ్వర్ రెడ్డిలు విరాళంను శనివారం అందించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని నాగేపల్లి గ్రామంలో నూతనంగా శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంను నిర్మింస్తున్నారు. ఈ క్రమంలో దాతలు తోట నారాయణ రూ.85వేలు, వెంకటేశ్వర్ రెడ్డి రూ.30వేల విలువగల చెక్కులను సర్పచ్ కొండవేణ ఓదేలు యాదవ్‌కి అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ వేగొలపు శ్రీనివాస్ గౌడ్, టీఆర్ఎస్ గ్రామాశాఖ అధ్యక్షులు గద్దల శంకర్, రాజేశం తదితరులున్నారు.

# విద్యార్ధులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

విద్యార్ధులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సహస్ర జూనియర్ కాలేజి ప్రిన్సిపల్ సిద్దిరాల శ్రీనివాస్ అన్నారు. కాలేజి ప్రీమియర్ లీగ్ విజేత జట్టుకు శనివారం ట్రోఫీని కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ చదువు,ఆటలు,పాటలు వంటి సంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్ధులు పాల్గొని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్న మెంట్ స్పాన్సర్ సురేష్,మహేష్, డైరెక్టర్‌లు నరేష్, పవన్‌కుమార్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

## జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

ప్రజా సంక్షేమ ప్రభుత్వం ధ్యేయం అని జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు.అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడులకను శనివారం పద్మనాయక పంక్షణ్ హాల్ లో దివ్యాంగుల వయోవృద్దుల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధిలు జడ్పి చైర్‌పర్సన్ న్యాలకొండ ఆరుణ,జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు ఎస్పి చంద్రయ్య హజరయ్యరు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ దివ్యాంగులకు,వయోవృద్దులకు అమలువుతున్న సంక్షేమ పథకాలలో ఇతర రాష్ట్ర ప్రభుత్వల కన్న తెలంగాణ ప్రభుత్వం ముందు ఉంటుందని తెలిపారు.ప్రజల సంక్షేమానికి పెద్ద పీత వేస్తున్నారని అన్నారు.దివ్యాంగుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపడుతుందన్నారు.అసరా పించాను నెలకు



దివ్యాంగులకు 3016 రుపాయిలు అందించడం జరుగుతుందని తెలిపారు.అందులైన బాల బాలికలకు ప్రత్యేక విద్య బోధనకై ఉపాధ్యాయిలకు విద్య బోధన శిక్షణ కేంద్రాలు ప్రారంభించుకోవడం జరిగింద న్నారు. వికాలంగులను ప్రధాన స్రవంతిలో కలపడానికి ఉచితంగా అధునాతన ఉపకరణలను పంపిణి చేయడం జరుగుతుందని అన్నారు. వివాహ ప్రోత్సహక బహుమతులు అందించడం జరుగుతుందని అన్నారు.అనంతరం ట్రై స్కూటర్‌లను అందజేశారు.దివ్యాంగులకు రిజ్వర్ చేయ బడిన బ్యాక్లగ్ ఖాళీలను పూర్తి చేయుటకు ప్రత్యేక నియామక కమిటిలను ఏర్పటు చేయడం జరిగిందన్నారు. ఉద్యోగల భర్తిలో రిజర్వేషన్లు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి సిఈవో గౌతం రెడ్డి,డిడబ్యూవో లక్ష్మిరాజం,సడిపివో ఎల్లయ్య,సఖీ సెంటర్ రోజా,సుచరిత దివ్యాంగుల పాల్గొన్నారు.






# సెస్ ఎన్నికల బరిలో బొల్లి రామ్మోహన్

సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 03, ప్రభాతవార్త :



సిరిసిల్ల విద్యుత్ సహకార సరఫరా సంఘం (సెస్) ఎన్నికల్లో టిఆర్ఎస్ జిల్లా బిసీ నాయకుడు బొల్లి రామ్మోహన్ పోటీ చేయడానికి రంగం సిద్దం చేసుకుంటున్నారు. సిరిసిల్ల పట్టణం నుంచి డైరెక్టర్‌గా పోటీ చేసేందుకు మంత్రి కెటిఆర్ అవకాశం కల్పిస్తారనే ఆశతో బొల్లి అందుకు తగిన ఏర్పాట్లు చేసుకుంటున్నాడు. సెస్ ఎన్నికల ప్రక్రియ ఈ నెల ఐదు నుంచి ప్రారంబం కానుండగా ఈ నెల 24న ఎన్నికలు జరుగనున్న సంగతి తెలిసిందే. టిఆర్ఎస్ పార్టీ తరపున అభ్యర్ధిగా సిరిసిల్ల పట్టణం నుంచి డైరెక్టర్ స్థానానికి రామ్మోహన్ పోటీ చేయనున్నారు. టిఆర్ఎస్ పార్టీలో గత కొంత కాలంగా చురుకుగా పాల్గొంటున్న రామ్మోహన్‌కు మంత్రి డైరెక్టర్‌గా పోటీ చేయడానికి అవకాశం ఇస్తానని చెప్పినట్లు తెలుస్తోంది. మంత్రి ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చిన సమయంలో రామ్మోహన్ బేటీ అయి సెస్ డైరెక్టర్‌గా పోటీ చేసే అవకాశం కల్పించాలని మంత్రిని కోరారు. ఈ సందర్బంగా డైరెక్టర్‌గా పోటీ చేయడానికి ఒప్పుకున్నట్లు పార్టీ వర్గాలు పెర్కోంటున్నాయి. నలుగురికి సాయం చేసే గుణం ఉండడంతో పాటు ఆర్ధికంగా ఉన్న బొల్లి డైరెక్టర్ స్థానాన్ని గెలిస్తే చైర్మన్ రేసులో ఉంటారని బావిస్తున్నారు.

# బిసి విధ్యార్ధి సంఘం అధ్వర్యంలో శ్రీకాంత్ చారి వర్ధంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



తెలంగాణ మలిదశ తొలి విద్యార్ధి అమరుడు శ్రీకాంత్ చారి వర్ధంతి వేడుకలను బిసి విద్యార్ధి సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ రవిగౌడ్ అధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.ఈ అనంతరం రవిగౌడ్ మాట్లాడుతూ శ్రీకాంత్ చారి విద్యార్ధి బలిదానం వల్ల తెలంగాణ సాధించుకోవడం జరిగిందన్నారు. తెలంగాణలో నిరుద్యోగులకు నిరాశ మిగిలిందన్నారు.శ్రీకాంత్ చారి జీవిత చరిత్రను పుస్తకాలలో చేర్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ అంజనేయిలు, ప్రకాష్,మహిళ నాయకురాలు తేజ, సౌమ్య, అంకిత, అక్షిత, అంజలి, వర్ష తదితరులు పాల్గొన్నారు.

**-రచయిత సంఘం అద్వర్యంలో వర్ధంతి వేడుకలు....**

రాజన్న సిరిసిల్ల రచయితల సంఘం అధ్వర్యంలో శ్రీకాంత్ చారి వర్ధంతి వేడుకలను అంబేద్కర్ చౌరస్తాలో నిర్వహించారు.శ్రీకాంత్ చిత్రపటానికి అఖిల భారత రచయిత సంఘం అధ్యక్షుడు జూకంటి జగన్నాథం పూలమాల వేసి ఘనమైన నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా జగనాథ్నం మాట్లాడుతూ తెలంగాణ బలిదానం చేసుకున్న మొదటి అమరుడు శ్రీకాంత్ చారి మరణం వినన తర్వత తెలంగాణ పోరాటం ఉధృతం అయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రచయిత సంఘం అధ్యక్షుడు యెల్లగొండ రవి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అకునూరి శంకరయ్య, వెంగళ లక్ష్మణ్, దేవనందం,అడెపు లక్ష్మణ్, సాయి,మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరికి అవార్డులు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

జిల్లా కేంద్రంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా కమాన్‌పూర్ మండలం పెంచికల్‌పేట గ్రామ పంచాయతీ ఉపాధి హామీ పథకంలో పని చేసే ఇద్దరు అవార్డులు అందుకున్నారు. వంద రోజుల పని దినములు పూర్తి చేసిన వికలాంగురాలు అనవేన లక్ష్మికి, విధులు సక్రమంగా నిర్వహించిన ఫీల్డ్ అసిస్టెంట్ దొంతుల రాజయ్యలకు అవార్డులు లభించాయి. ఈ మేరకు జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కుమార్ దీపక్ చేతుల మీదుగా ఈ అవార్డులు వారు అందుకున్నారు. ఈ సందర్భంగావారిని సర్పంచ్ కొండ వెంకటేష్ అభినందించారు.

## శ్రీకాంతాచారికి ఘనంగా నివాళులు

### - విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలి

### - చింతోజు బాలయ్య

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** మలిదశ తెలంగాణ ఉద్యమ అమరవీరుడు శ్రీకాంతచారి వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద విశ్వబ్రాహ్మణ (స్వర్ణకారులు) సంఘం అధ్యక్షులు చింతోజు బాలయ్య ఆధ్వర్యంలో శ్రీకాంతచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చింతోజు బాలయ్య మాట్లాడుతూ విశ్వకర్మలు తెలంగాణ ఉద్యమ సమయంలో సకలజనుల సమ్మెలో మిలియన్ మార్చ్‌లో ఇలా ఉద్యమ నేతలు ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నలభైలక్షల మంది విశ్వబ్రాహ్మణులు వారి పనిముట్లతో రోడ్డెక్కి నిరసనలు తెలిపి ఉద్యమ నాయకులకు అండగా నిలిచి ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా ముందుండి పోరాటం చేశారన్నారు. నా ఆత్మ బలిదానంతోనైనా తెలంగాణా సిద్ధించాలని ఒంటిపై నిప్పులు చెలరేగుతున్నా జై తెలంగాణ నినాదాలు చేసిన శ్రీకాంతచారి విశ్వబ్రాహ్మణుడేనని గుర్తు చేశారు. అలాంటి శ్రీకాంతచారి విగ్రహం నెలకొల్పడానికి మండల కేంద్రంలో గద్దెను నిర్మించాక పనులు నిలిపివేశారని తెలంగాణా కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతచారి విగ్రహాన్ని నెలకొల్పకుండా అడ్డుకోవడం బాధాకరం అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా మండల విశ్వబ్రాహ్మణ(స్వర్ణకారుల) సంఘం ఆధ్వర్యంలో నివాళులు అర్పించామని ఉద్యమ సమయంలో విశ్వ బ్రాహ్మ ణులు సుమారు ముప్పై రెండు మంది ఆత్మ బలిదానం చేసుకున్నారని ఈ సందర్భంగా వారందరికీ జోహార్లు తెలుపుతున్నాం అన్నారు.

**ఆకలి చావుల నుండి విశ్వబ్రాహ్మణులను ఆదుకోండి...**

రాష్ట్ర వ్యాప్తంగా నలభై లక్షల మందికి పైగా విశ్వబ్రాహ్మణులు ఉన్నారని కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో ప్రస్తుతం విశ్వబ్రాహ్మణుల పరిస్థితి దారుణంగా ఉందని వడ్రంగి వృత్తి చేసుకునే వారికి అటవీశాఖ అధికారుల వేధింపులు, స్వర్ణకారులకు పోలీసుల వేధింపులు ఎక్కువయ్యాయని పని దొరకక పస్తులు ఉంటున్న కుటుంబాలు ఎన్నో ఉన్నాయని రాష్ట్ర వ్యాప్తంగా విశ్వబ్రాహ్మణులు ఇప్పటి వరకు సుమారు అయిదు వందల మంది ఆత్మహత్యకు పాల్పడ్డారని, ఇటీవలి కాలంలో వరంగల్‌లో పని దొరుకక పూట గడవక ఆత్మహత్య చేసుకున్న స్వర్ణకార దంపతుల కథనం ఉన్న దినపత్రికను, మీడియా ముందు ప్రదర్శిస్తూ ఇకనైనా ప్రభుత్వం స్పందించి విశ్వబ్రాహ్మణుల సమస్యలపై దృష్టిసారించాలని చింతోజు బాలయ్య అన్నారు. విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని అధునాతన పనిముట్లు కొనుక్కోవడానికి సబ్సీడీతో కూడిన ఋణాలు అందించాలని, ప్రొఫెసర్ జయశంకర్, శ్రీకాంతచారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఇలా పలు డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని ఎంఆర్‌వో సురేశ్ కుమార్‌కు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో వెంగళం శ్రీనివాస్, దురుసోజు అనిల్, చిలుముల నవీన్, తుమ్మనపెల్లి సతీష్, సుంకోజు సత్యనారాయణ, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా పోటీల నిర్వహణ

### - వికలాంగుల సంక్షేమానికి కేసీఆర్ ఎంతో కృషి చేస్తున్నారు

### - గాండ్ల సుమతి

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల వనరుల కేంద్రంలో మండలంలోని ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసిస్తున్న ముప్పై ్వ మంది వికలాంగులైన విద్యార్థులకు చిత్రలేఖనంతో పాటు పలు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రోత్సాహకం ఇస్తూ అందరికీ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ ్య అతిథిగా హాజరైన సర్పంచ్ గాండ్ల సుమతి విద్యార్థులను వారి తల్లిద ండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ వికలాంగులమని ఎప్పుడూ బాధపడవద్దని ప్రతీ మనిషికి ఏదో ఒక ప్రత్యేకమైన నైపుణ్యం ఉంటుంది కాబట్టి తల్లిదండ్రులు అధ్యాపకులు వారి నైపుణ్యాన్ని గుర్తించి వారిని ప్రోత్సహించాలని ముఖ్యంగా విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని కోలో ్వద్దని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని వాటన్నింటిని సద్వినియోగం చేసుకుంటూ మేము ఏమీ తక్కువ కాదు తలుచుకుంటే ఏదైనా సాధించగలుగుతాం అనే పట్టుదలతో విద్యార్థులు ముందుకు వెళ్ళాలని అన్నారు.

**అంగవైకల్యం అడ్డుకారాదు**
**- ఎంపిడివో నీర్ల రమాదేవి**

ఎంపిడివో రమాదేవి మాట్లాడుతూ మీలో ఉన్న నైపుణ్యానికి అంగవైకల్యం అడ్డుకారాదని మనిషి సక్సెస్‌కు అంగవైకల్యానికి సంబంధం ఉండదని మీకు నచ్చిన నైపుణ్యం ఉన్న రంగు వైపు ఓ లక్ష్యం పెట్టుకొని కష్టపడితే ఏ అంగవైకల్యం మీ సక్సెస్‌ను అడ్డుకోలేదని దీనికి కావల్సిందల్లా మానసిక స్థైర్యం, ప్రోత్సాహం, పట్టుదల ఉంటే చాలని ఎక్కడా వికలాంగులమనే భావన రాకుండా జీవితంలో ముందుకు వెళ్ళడానికి కృషిచేయాలని అన్నారు. చిత్రలేఖనం పోటీల్లో చూడముచ్చటగా ఉండి సమాజానికి సందేశం ఇచ్చేలా ఉన్న చిత్రాలను చూసి అవి గీసిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో విఠల్ నాయక్, మనీశ్వరి, శ్రీకాంత్‌రెడ్డి, తుమ్మ రాజేందర్, సాయి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఎంఆర్‌సి సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఇంకా ఎన్నేళ్ళకు హై లెవెల్ బ్రిడ్జి పనులు పూర్తి చేస్తారు...

### - ప్రభుత్వాన్ని ప్రశ్నించిన కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్

### - కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన ధర్నా

**వేములవాడ, ప్రభాతవార్త** : వేములవాడ పట్టణంలోని బ్రిడ్జి శంకుస్థాపన చేసి నేటికి ఆరు సంవత్సరాలు దాటిపోయిందని ఇంతవరకు కూడా బ్రిడ్జి పనులు పూర్తి చేయడం లేదని కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్ అన్నారు. హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం మూలవాగులో బ్రిడ్జి కింద నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడం లేదని, స్థానిక పాలకుడి నిర్లక్ష్యం వల్ల ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నదన్నారు. బ్రిడ్జి శంకుస్థాపన అప్పటి రోడ్డు భవనాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 2016 జులై 5న శంకుస్థాపన చేసి నేటికి ఆరు సంవత్సరాలు దాటిందని ఇంతవరకు కూడా ఆపనులు పూర్తి కాలేదన్నారు. బ్రిడ్జి పనులు చేస్తున్న తరుణంలో మూడుసార్లు బ్రిడ్జి కూలిపోవడం జరిగిందని, ఇక్కడి పాలకుడి నిర్లక్ష్యం వల్ల పనులు నత్తనడకన సాగుతున్నాయని అన్నారు. బ్రిడ్జి కాంట్రాక్టర్ గతంలో బ్రిడ్జి ముందు ఫ్లెక్సీలు ఏర్పాటు చేశాడని బిల్లులు రాక పనులు ఆపుతున్నామని అప్పుడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేసినప్పుడు ఒక బ్రిడ్జి పూర్తి చేశారని, ఇంకొక బ్రిడ్జి పూర్తిచేయలేకపోతున్నారని వారన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారం ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప ఇప్పుడు ఎలాంటి అభివృద్ధి చేయలేదని వారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాజన్న ఆలయానికి ఏటా 100 కోట్లు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఒక రూపాయి ఇవ్వలేదని గుర్తు చేశారు. ముంపు గ్రామాలకు ఇచ్చిన హామీని ఇంతవరకు నెరవేర్చలేదని అన్నారు. వెంటనే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. వెంటనే హైలెవెల్ బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని లేకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి, నాయకులు సంగ స్వామి యాదవ్, చిలుక రమేష్, చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, ముడికె చంద్రశేఖర్, సోయినేని కరుణాకర్, పాత సత్యలక్ష్మి, తూము మధు, కనికరపు రాకేష్, కదిరె రాజ్‌కుమార్‌గౌడ్, తోట లహరి, నాగుల రాముగౌడ్, కూర దేవయ్య, వస్తాది కృష్ణగౌడ్, వరిజె మల్లేశం, లింగంపల్లి కిరణ్, చిలివేరి శ్రీనివాస్‌గౌడ్, పల్లపు రాజేందర్, అక్కనపెల్లి నరేష్, దండుగుల తిరుపతి, కోలకాని రాజు, నాగుల మహేష్, గడ్డం రేణుక, మెండె రాజు, మామిడాల శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



## న్యాయం చేయాలని వేడుకుంటున్న రైతు - కలెక్టర్‌కు వినతి

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తాను సాగుచేసుకుంటూ తన స్వంత పాత పట్టా భూమిలో నాటిన మొక్కలను తొలగించి తన భూమి ఆక్రమించే ప్రయత్నం చేస్తూ



బెదిరింపులకు పాల్పడుతున్నారంటూ ఓ రైతు ఆవేదన వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. రైతు తెలిపిన వివరాల ప్రకారం... తంగళపల్లి మండలంలోని ఓబులాపూర్ గ్రామానికి చెందిన కొమ్మెట ఎర్ర రామయ్య సర్వే నెంబర్ 177లో 1.20 గుంటల భూమిలో గత 42 సంవత్సరాలుగా సాగు చేస్తున్నాడు. 2016-2017లో జాతీయ ఉపాధిహామీ పథకం కింద మామిడి తోట పెట్టాడు. ఆ తోట చెట్లు నాటుకోకపోవడంతో వరిపంట గత సంవత్సరం 2022 వర్షాకాలం పంట వరకు సాగు చేశాడు. అగ్రికల్చర్ ఆఫీస్ నుండి తనకు ఫామాయిల్ చెట్టు రావడంతో వాటిని నాటాడు. అయితే నవంబర్ 29న పక్క భూమికి చెందిన ఓ వ్యక్తి తన భూమిలో నాటిన ఫామాయిల్ చెట్లను సుమారు 80 మొక్కలు తొలగించడమే కాకుండా గత మూడు నెలలుగా పోలీస్ స్టేషన్‌లో తనపై ఫిర్యాదు చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడని, ప్రతినిత్యం దాదాపు 20 మంది వ్యక్తులతో వచ్చి తనను బెదిరింపులకు గురిచేస్తున్నాడని రైతు ఎర్ర రామయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. మొక్కలు తొలగించడం వల్ల తనకు సుమారుగా లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు తెలిపాడు. అన్యాయంగా తన భూమిలో మొక్కలను తొలగించడమే కాకుండా తనను ఇబ్బందులకు గురిచేస్తూ తన భూమిని ఆక్రమించాలని చూస్తున్న సదరు వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవడంతో పాటు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి తనకు న్యాయం చేయాలని బాధిత రైతు, కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. జిల్లా మంత్రి కేటిఆర్, సంబంధితశాఖ అధికారులు స్పందించి తనకు న్యాయం జరిగే విధంగా చూడాలని లేనియెడల తనకు మరణమే శరణ్యమని బాధిత రైతు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నాడు.

## కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన సర్పంచ్ రవీందర్

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని చీర్లవంచ గ్రామంలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను సర్పంచ్ జక్కుల రవీందర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి చెక్కులను మంజూరుకు కృషిచేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పేదల ప్రజల కోసం కళ్యాణలక్ష్మి లాంటి గొప్ప పథకం తీసుకొచ్చి పేదోళ్ల కష్టాల్లో సీఎం కేసీఆర్ వెలుగులు నింపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల రవీందర్, ఎంపిటిసి నలవాల రేణుక జలేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ కోగిలంచ బ్రహ్మం, వార్డు సభ్యులు పలుమార్ శ్రీకాంత్, నాయిని ప్రభాకర్‌రావు, మానువాడ మల్లేశం, భీమరి అంజయ్య, వేల్పుల మహేష్, అంజయ్య, దామోదర్, రాములు, మచ్చ మల్లయ్య, నర్మేటి ఎల్లయ్య, వేల్పుల బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 5న మండల సర్వసభ్య సమావేశం

**ధర్మపురి, ప్రభాతవార్త :** ధర్మపురి మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 5న నిర్వహించడం జరుగుతుందని ఎంపిడివో ప్రవీణ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిపి ఎడ్ల చిట్టిబాబు అధ్యక్షతన ఉద్యం 10.30ని.లకు సమావేశం ప్రారంభం అవుతుందని, సమావేశానికి ప్రజాప్రతినిధులు వివిధ శాఖల అధికారులు హాజరు కావాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# కేసీఆర్ లేకపోతే సంక్షేమ పథకాలు బంద్

- కేసీఆర్‌ను కాపాడుకోకపోతే నష్టపోయేది మనమే
- గుడిని గుడి లింగాన్ని మింగిన బిసి దొర ఈటల
- ఒక్క అవకాశం ఇవ్వండి.... సేవ చేసి చూపిస్తా....
- కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



జమ్మికుంట, ప్రభాత వార్త:

తెలంగాణ సిఎం కేసీఆర్ లేకపోతే ప్రజా సంక్షేమ పథకాలు బంద్ అవుతాయని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్‌ను కాపాడు కోకపోతే నష్టపోయేది మనమేనని, ఆయన అవసరం మనకు ఎంతో ఉందన్నారు. దేశంలో 29 రాష్ట్రాలు ఉండగా తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు మిగిలిన 28 రాష్ట్రాల్లో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు పాలించే రాష్ట్రాలే అయిన ఏ ఒక్క రాష్ట్రంలోనైనా తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం రైతుల బావులకు మీటర్లు పెడతామని అలా మీటర్లు పెడితే ఒక్కో రైతుకు రూ. 25 వేల కరెంటు బిల్లు వస్తుందన్నారు. కేసీఆర్ ప్రాణమున్నంత వరకు మీటర్లు పెట్టనీయమని అడ్డుపడ్డారని తెలిపారు. ఈటల రాజేందర్ బిసి ముసుగు వేసుకున్న దొర అని అన్నారు. ఆయన రూ. 100 కోట్లతో ఐదు ఎకరాలలో విలాసవంతమైన ఇల్లు నిర్మించుకున్నారని ఆ డబ్బంతా ఎక్కడి నుండి వచ్చిందని ఆయన ప్రశ్నించారు. జమ్మికుంట పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుండి వచ్చిన 73 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 73 లక్షలకు పైగా చెక్కులను పంపిణీ చేశారు. నాకు డబ్బు, ఇల్లు, మంచి కారు అన్ని ఉన్నాయని, నేను సంపాదించు కోవడానికి రాజకీయాల్లోకి రాలేదని, ప్రజలకు సేవ చేయడానికి వస్తున్నానని ఒక్కసారి అవకాశం ఇస్తే ప్రజలకు సేవ చేసి చూపిస్తానని అన్నారు. సిద్ధిపేట కంటే ఎక్కువ అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, ఎంపిపి దొడ్డే మమత ప్రసాద్, జడ్‌పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యాం, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న కోటి, తహశీల్దార్ బండి రాజేశ్వరి, మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య, ఎంపిడివో సతీష్ కుమార్, ఆర్‌ఐలు సంతోష్, తిరుపతి, వైస్ ఎంపిపి పోల్సాని తిరుపతి రావు, సర్పంచులు ఫోరం అధ్యక్షులు మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షురాలు కడవెరుగు మమత, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తెలంగాణను అన్ని రంగాల్లో నెంబర్ వన్‌గా నిలుపుతున్న సిఎం కెసిఆర్

- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే చేరికలు
- పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్



ముత్తారం, ప్రభాతవార్త.

తెలంగాణను అన్ని రంగాల్లో సిఎం కెసిఆర్ నెంబర్ వన్‌గా నిలుపుతున్నారని పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. మైదబండ మాజీ ఎంపిటిసి, ఎంపిటిసి ఫోరం మండల మాజీ అధ్యక్షురాలు చెలుకల లింగ భవానీ సుధీర్‌తోపాటు 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు తెరాసా తీర్థం పుచ్చుకున్నారు. ఈ మేరకు వారికి పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ శనివారం మండల కేంద్రంలో తెరాసా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు జరుగక ముందు కాంగ్రెస్ పాలనలో అభివృద్ధిలో తెలంగాణ ప్రాంతంగా పూర్తిగా వెనుకబడి ఉండేదని అన్నారు. సీమాంధ్రుల పాలన నుంచి విముక్తి దొరకకా ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అనంతరం తెరాసా అధికారంలోకి వచ్చిందని, గత ఎనిమిదేళ్ల సిఎం కెసిఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందని అన్నారు. అంతేగాకుండా దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా సిఎం కెసిఆర్ సంక్షేమ పథకాలను చేపడుతున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే కాంగ్రెస్ నుంచి తెరాసాలో చేరుతున్నారని అన్నారు. గత పాలకుల పాలనలో మంథని నియోజక వర్గం అభివృద్ధి చెందలేదని, ఒక దఫా తాను ఎమ్మెల్యేగా పని చేశాక ఎంతో అభివృద్ధి చేపట్టానని అన్నారు. ఎన్నికలు అన్నాక గెలుపు ఓటములు సహజమని, రానున్న ఎన్నికల్లో మరో మారు మంథని నియోజక వర్గ ప్రజలు తనను ఆదరించి ఆశీర్వదించాలని జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ కోరారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ, ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్, జడ్పిటిసి చెలుకల స్వర్ణ లత అశోక్ యాదవ్ సింగల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, తెరాసా మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ అత్తె చంద్రమౌళి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు నూనె కుమార్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు పప్పు స్వరూప, మండల యూత్ అధ్యక్షులు రాగుల సతీష్, సర్పంచ్‌లు వేల్పూరి సంపత్, నెత్తెట్ల మహేందర్, నాయకులు గూట్ల రవీందర్, అలువోజు రవీందర్, నాంసాని సమ్మయ్య, శ్రీనివాస్, చంద్రమౌళి, ఒదెలు తదితరులున్నారు.

# పద్మశాలి వివాహ పరిచయ వేధికను సద్వినియోగం చేసుకోవాలి

రామగిరి, డిసెంబర్ 03, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో 11న నిర్వహిస్తున్న పద్మశాలి వివాహ పరిచయ వేధికను జిల్లాలోని పద్మశాలి వధూవరులు సద్వినియోగం చేసుకోవాలని రామగిరి మండలంకు చెందిన జిల్లా అధ్యక్షులు తుమ్మ మధుసూదన్, కల్వచర్ల గ్రామంకు చెందిన జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక సారయ్యలు ప్రకటనలో శనివారం కోరారు. వివరాలల్లోకి వెళ్ళితే రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్విరామంగా గత ఆరు సంవత్సరాలుగా పద్మశాలి వధూవరులు వివాహ పరిచయ వేధిక కొనసాగుతోందని. అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా రాష్ట్ర పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 11న హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలోని సంఘం చేస్తోందన్నారు. ఈ సదవకాశంను జిల్లాలోని పద్మశాలి వధూవరులు వినియోగించుకోవాలన్నారు. పరిచయ వేధికకు వచ్చే జిల్లాలోని పద్మశాలి వధూవరులు పోస్టుకార్డు సైజు ఫోటోతో పాటుగా బయోడేటాతో వివాహ పరిచయ కార్యక్రమంలో హాజరుకావాలని రామగిరి మండలంకు చెందిన జిల్లా అధ్యక్షులు తుమ్మ మధుసూదన్, కల్వచర్ల గ్రామంకు చెందిన జిల్లా ప్రధాన కార్యదర్శి కొలిపాక సారయ్యలు ప్రకటనలో శనివారం కోరారు. మిగితా సమాచారం కొరకు రాష్ట్ర కన్వీనర్ 9949349470, కో కన్వీనర్ 9399937948, నెంబర్లో సంప్రదించాలన్నారు.

# అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే టీఆర్ఎస్ లక్ష్యం : ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

**నష్టపోయిన కుటుంబాలకు పరిహారం అందజేత**


కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే టీఆర్ఎస్ లక్ష్యమని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. భారీ వర్షాల కారణంగా ప్రకృతి వైపరీత్యాల వల్ల కోరుట్ల పట్టణంతో పాటూ మండలంలోని పలు గ్రామాల్లో ఇల్లు కూలీ ఇబ్బందులకు పాలైన కుటుంబాలకు ఆర్థిక సహాయం కింద మంజూరైన రూ. 5లక్షల 89వేల విలువ గల 164చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు అన్ని రకాలుగా మేలు చేసేందుకు ఎన్నో రకా సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల కూడా నష్టపోయిన పేద కుటుంబాలకు ఆదుకునేందుకు నష్ట పరిహారాన్ని కూడా చెల్లిస్తుందని ప్రజలందరూ రాయబోయే కాలంలో టీఆర్ఎస్ పార్టీకి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘు అధ్యక్షుడు చీటి వెంకట్రావ్ ఎంపీపీ తోట నారాయణ, పట్టణాధ్యక్షుడు అన్నం అనీల్, మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, మున్సిపల్ చైర్మెన్ గడ్డమీది పవన్‌లతో పాటూ ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

కథలాపూర్, ప్రభాతవార్త



జగిత్యాల జిలా కేంద్రంలో ఈ నెల 7న నిర్వ హించే ముఖ్య మంత్రి కేసీఆర్ సభను విజయ వంతం చేయాలని వేముల వాడ ఎమె ్మల్యే చెన్నమనేని రమేష్‌బాబు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 7న జగిత్యాల కలెక్టరేట్, ఇతర కార్యాలయాలను ప్రారంభించి తర్వాత జరిగే సభకు కథలాపూర్, మేడిపల్లి, భీమారం మండలాలకు చెందిన వేల సంఖ్యలో ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొనాలన్నారు. కథలాపూర్, మేడిపల్లి మండల ప్రజలకు ప్రధానమైన సాగునీటి సమస్యలపై సీయం కేసీఆర్ ప్రకటన చేయనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమె ్మల్సీ, బహిరంగ సభ నియోజకవర్గ పరిశీలకులు నారదాసు లక్ష్మణ్‌రావు, మాజీ మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి, జడ్పీ వైస్ చైర్మెన్ హరిచరణ్‌రావు, ఎంపీపీ దొనకొండ ఉమాదేవి, జవ్వాజి రేవతి, జడ్పీటీసీ నాగం భూమయ్య, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యం

**అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలి**

**ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలి**

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

పేదల సంక్షేమమే సిఎం కెసిఆర్ లక్ష్యమని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణానికి చెందిన 93 మంది లబ్దిదారులకు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన 33 లక్షల 40 వేల రూపాయల విలువగల చెక్కులను లబ్దిదారులకు జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత నిరుపేదలకు అండగా ముఖ్యమంత్రి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది అని అన్నారు. వివిధ రోగాలతో శస్త్ర చికిత్సలు చేసుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి సిఎం సహాయనిధి ఒక వరం అని అన్నారు. జగిత్యాల మెడికల్ హబ్‌గా మారిందని, 100 కు పైగా వైద్యులు సేవలు అందుబాటులో ఉన్నాయని ఉపయోగించుకోవాలని అన్నారు. గతంలో కంటే ఆరోగ్యశ్రీ అత్యధిక వైద్య సేవలు తెలంగాణ రాష్ట్రంలో అందుతున్నాయి అని అన్నారు. కొందరు అసత్య ప్రచారం చేస్తున్నారని నమ్మవద్దని ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీకాంతచారి వర్ధంతి వేడుకలు

**చందుర్తి, ప్రభాతవార్త :**
తెలంగాణ మలిదశ తొలి అమరుడు శ్రీకాంతచారి 13వ వర్ధంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రీకాంతచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంతచారి హైదరాబాద్‌లో విద్యార్థి నాయకుడిగా చురుకైన పాత్రను పోషించాడని, తెలంగాణ ఉద్యమ కార్యక్రమాలను ముందుండి నడిపించాడని, సెలవుల్లో ఇంటికి వెళ్లినా గానీ తెలంగాణ ధ్యాసే, తెలంగాణ ఉద్యమ పాటలు పాడుతూ తెలంగాణ నినాదాలు చేస్తూ కవితలు రాస్తూ ఉండేవాడని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమకారులపై ప్రభుత్వం ధమనకాండ, అరెస్టులను చూసిన శ్రీకాంతచారి తట్టుకోలేకపోయాడని, ఆ ఉద్వేగంతో కట్టలు తెంచుకున్న ఆగ్రహతో తన చావుతోనైనా ఈ మొండి ప్రభుత్వంలో చలనం తీసుకురావాలని హైదరాబాదులోని ఎల్బీనగర్ చౌరస్తాలో కేసీఆర్ అరెస్టుకు నిరసనగా జరిగిన ధర్నాలో 2009లో ఒంటిమీద పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నాడని, ఉద్యమ జ్వాలను రగిల్చి అగ్నికి ఆహుతి అవుతూ జై తెలంగాణ అంటూ నినదించాడని, నీవైనా న్యాయం చేయమంటూ అంబేద్కర్ విగ్రహాన్ని వేడుకున్నాడని, కాలిన గాయాలతో కామినేని, యశోద, ఉస్మానియాతో పాటు చివరకు అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ డిసెంబర్ 3, 2009 రాత్రి తుదిశ్వాస విడిచాడన్నారు. ఐదు రోజుల పాటు మృత్యువుతో పోరాడుతూ కూడా తెలంగాణ స్మరణ చేశాడని, బతికితే తెలంగాణ కోసం మళ్లీ చావడానికైనా సిద్ధమన్నాడని, తెలంగాణ బిడ్డ ఎగిసే మంటల్లో బూడిదవుతుంటే టీవీల్లో చూసిన నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గుండెలు రగిలాయని, ప్రతిఒక్కరూ ఉద్యమానికి విద్యుక్తులయ్యేలా శ్రీకాంతచారి ఉద్యమజ్వాల రగిలించాడని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసి అమరుడైన శ్రీకాంతచారి తెలంగాణ ప్రజలందరికీ గుండెల్లో నిలిచిపోయాడన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్, ముఖేష్, రవి, చంద్రకళ, సాహితీ, స్వప్న, మమత, పాల్గొన్నారు.



## 5,6 తేదీల్లో జరిగే రిలే నిరాహార దీక్షను విజయవంతం చేయాలి

### - సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
తంగళపల్లి మండలంలోని ఇందిరమ్మ కాలనీలో సిపిఐ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయం ముందు ఐదు, ఆరవ తేదీల్లో ఇందిరమ్మ కాలనీలో అసంపూర్తిగా ఉన్న ఇండ్ల లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకునేందుకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం ప్రకటించాలని సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహిచే రిలే నిరాహార దీక్షలో లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ రిలే నిరాహార దీక్ష సిపిఐ రాష్ట్ర నాయకులు మర్రి వెంకటస్వామి చేతుల మీదుగా ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, మండల కార్యదర్శి మంచికట్ల రమేష్, సిపిఐ మండల నాయకులు నాగరాజు, చంద్రం, మల్లయ్య, రాజవ్వ, శంకర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కనమేణి చక్రధర్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
ముస్తాబాద్ పీఏసిఎస్ మాజీ చైర్మన్ కనమేని చక్రధర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు పదివేల రూపాయల విరాళం అందించగా పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కొల్లూరి చంద్రశేఖర్ విద్యార్థులతో కలిసి చక్రధర్‌రెడ్డికి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎంసి చైర్మన్ మాట్లాడుతూ చక్రధర్‌రెడ్డి తన జన్మదినం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు పాఠశాల అవసరాల కోసం ఆర్థిక సహాయం చేయడం సంతోషదాయకం అందువల్లే మా పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రుల తరపున కేక్ కట్‌చేసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశామన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు చక్రధర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు మిరిదొడ్డి శేరయ్య, శివకేశవ ఆలయ వైస్ చైర్మన్ ముక్క మల్లయ్య, సుంచు దేవయ్య, రమేశ్, పాల్గొన్నారు.



## చిట్నేని ఆగమ్మ నర్సింగరావు ట్రస్ట్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలోని కేసీఆర్ నగర్‌లో గల నిరుపేద మహిళలకు చిట్నేని ఆగమ్మ నర్సింగరావు ట్రస్టు నిర్వాహకులు చిట్నేని వెంకటేశ్వరరావు మాధవి దంపతులు మండలంలో చేస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా ఇరవై మంది నిరుపేద మహిళలకు బొంపెల్లి సురేందర్‌రావు ఆధ్వర్యంలో చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎద్దండి నర్సింహారెడ్డి మాట్లాడుతూ చిట్నేని వెంకటేశ్వర్‌రావు వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ట్రస్టు ద్వారా మండలంలో గతంలో చేసిన సేవలు, ప్రస్తుతం చేస్తున్న సేవలను గుర్తుచేస్తూ వారి సేవలను కొనియాడారు. బొంపెల్లి సురేందర్‌రావు, నల్ల నర్సయ్యలు మాట్లాడుతూ ఎంత ధనం ఉన్నా పేద ప్రజలకు సహాయం చేయాలనే తపన కలిగి ఉండడం అభినందనీయం అని ట్రస్టు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో శాదుల్ పాష, నందు, కంచం నర్సింలు, శీలం స్వామి, జహంగీర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## ట్యాంక్ బండ్‌పై విగ్రహం ఏర్పాటు చేయడం హర్షణీయం

### - నాగరాజుగౌడ్

**ముస్తాబాద్, ప్రభాతవార్త :** హైదరాబాదులోని ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని ఎంతో హర్షించదగ్గ విషయమని సర్వాయి పాపన్న మోకు దెబ్బ మండల అధ్యక్షుడు గున్నాల నాగరాజు గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న అన్ని వర్గాలకు చెందిన ప్రజల వ్యక్తి అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నప్పుడు సర్దార్ సర్వాయి పాపన్న చరిత్ర అణగదొక్కబడిందని కనుమరుగు అయ్యే పరిస్థితిలో స్వరాష్ట్రం సిద్దించాక సర్దార్ సర్వాయి పాపన్న చేసిన పోరాటాన్ని గుర్తించిన ప్రభుత్వం అధికారికంగా పాపన్న జయంతి కార్యక్రమాన్ని నిర్వహించిందని గుర్తు చేశారు. ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏరాప్టుకు ఆమోదం తెలిపినందుకు కేసీఆర్, కేటిఆర్‌లకు అందుకు కృషిచేసిన గౌడ





## కులం పేరుతో దూషించిన వ్యక్తులపై కేసు నమోదు

**వేములవాడ, ప్రభాతవార్త :**
వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేటకు చెందిన పావని అనే మహిళను భూమి విషయంలో ముగ్గురు వ్యక్తులు కులం పేరుతో దూషించారని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం హన్మాజీపేటలో 2014లో అదే గ్రామానికి చెందిన లచ్చిరెడ్డి వద్ద ఫిర్యాదుదారు పావని భూమి కొనుగోలు చేసింది. అట్టి భూమి రిజిస్ట్రేషన్ చేయకుండా తనకు తెలియకఉండా వేరే వాళ్లకు 2019లో రిజిస్ట్రేషన్ చేశారు. అట్టి భూమిలోకి ఫిర్యాదుదారు వ్యవసాయ పని నిమిత్తం వెళ్లగా లచ్చిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, లింగారెడ్డి అనే ముగ్గురు వ్యక్తులు కులం పేరుతో దూషించారని, అట్టి భూమిలోకి వస్తే చంపుతామని బూతులు తిట్టారని బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## శివకేశవ ఆలయంలో భగవద్గీతా పారాయణం

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
మండలంలోని పోతుగల్ శివకేశవ ఆలయంలో గీతా జయంతిని



పురస్కరించుకొని ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భగవద్గీత పారాయణం చేశారు. సర్పంచ్ గౌతంరావు భగవద్గీత పుస్తకాన్ని ప్రదర్శింపగా, ఆలయ అర్చకులు భగవద్గీత యొక్క ప్రాముఖ్యతను, శ్లోకాల సారాంశాన్ని శ్లోక పఠనం ద్వారా పొందే ఫలితాన్ని భక్తులకు తెలియజేశారు. భగవద్గీత సారాంశానికి మానవ పుట్టుక నుండి మొదలుకుంటే మరణించేంత వరకు జీవితం ముడిపడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎంఎస్ జిల్లా అధ్యక్షులు తోట ధర్మేందర్, తన్నీరు మాధవరావు, శేఖర్, సుఖన్య, రాణి, భీంరావు, భానుచందర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి జడ్పీ చైర్‌పర్సన్ ఘన సత్కారం

**తంగళపల్లి, ప్రభాతవార్త :**
అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గండి



లచ్చపేట గ్రామానికి చెందిన దివ్యాంగుడు బండి దేవేందర్ యాదవ్‌ను జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ మెమోంటో, జ్ఞాపిక అందజేసి శాలువాతో సిరిసిల్లలో ఘనంగా సత్కరించారు. ఈ మేరకు దివ్యాంగుడై ఉండి రాజకీయాల్లో రాణిస్తూ ప్యాక్స్ డైరెక్టర్‌గా రైతులకు సేవ చేయడం పట్ల జడ్పీ చైర్‌పర్సన్ దేవేందర్‌ను అభినందించారు. ప్రతి దివ్యాంగుడు దేవేందర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు.

## క్లాస్‌మెంట్‌కు అండగా నిలిచిన చిన్ననాటి మిత్రులు

### - 50 వేల రూపాయలు ఆర్థికసాయం అందజేత

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలం నేరెళ్ల గ్రామానికి చెందిన అతికం బాలాజీగౌడ్ అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా శనివారం అతని చిన్ననాటి మిత్రులు పరామర్శించి 50 వేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. బాలాజీకి మేమున్నామంటూ అండగా నిలిచిన మిత్రులు దుబ్బాక రమేష్, బైరినేని రాము, ఎండి కలిల్, వెళగం శ్రీనివాస్, వర్కల వెంకటేష్‌లకు బాలాజీ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## బ్యాంక్ కార్యకలాపాలపై విద్యార్థులకు అవగాహన

**-- విద్యార్థులు పొదుపు అలవాటు చేసుకోవాలి**

**-- తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వివిఆర్ఎస్ఎస్ కృష్ణ**

*జమ్మికుంట, ప్రభాత వార్త:*



విద్యార్థులు పొదుపు అలవాటు చేసుకుంటే వారి భవిష్యత్తు బంగారు మయం అవుతుందని ప్రతి ఒక్కరు పొదుపు అలవాటు చేసుకో వాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ వివిఆర్ఎస్ఎస్ కృష్ణ అన్నారు. బ్యాంక్ పొదుపు ఖాతాలపై శనివారం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. జీవితంలో సేవింగ్‌ను ఒక్క భాగంగా చేసుకోవాలని ఆయన తెలిపారు. విద్యార్థులు బ్యాంక్ సందర్శించి జీరో అకౌంట్‌తో బ్యాంక్ ఖాతా తెరువచ్చునని, మీరు ఇప్పటి నుండే సేవింగ్ చేసుకోవడం నేర్చుకో వాలని తెలిపారు. సురక్ష, జీవన జ్యోతి పథకాలు కూడా అందుబాటులో ఉన్నాయని అతి తక్కువ మొత్తాన్ని చెల్లించి ఆక్సిడెంట్ లేదా ఇతర ఆపత్కాల సమయాల్లో ఇన్సురెన్స్ అందిస్తారని వారు తెలిపారు. సైబర్ నేరగాళ్ల నుండి జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఒక్క ఆధార్ కార్డ్ తీసుకెళ్తే బ్యాంక్ ఖాతా ఓపెన్ చేసుకోవాలని దానితో ఏటిఎం కార్డు ఇస్తారని జమ్మికుంట బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. సుధాకర్ పిల్లలకు తెలిపారు. అనంతరం మేనేజర్ చేతుల మీదుగా విద్యార్థిని, విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, ప్యాడ్స్ అందించారు. అనంతరం కళాకారుల బృందం సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను బాగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మహేష్, సారంగపాణి, సతీష్, అయిలయ్య, సారయ్య, అవినాష్, భాగ్యలక్ష్మి, రమా కుమారి, రేణుక, కరుణ బ్యాంక్ సిబ్బంది, పాల్గొన్నారు.

## నేడు ఆవోపా నూతన భవనం ప్రారంభోత్సవం

*జమ్మికుంట, ప్రభాత వార్త:*

ఆదివారం జమ్మికుంటలో నూతనంగా నిర్మించిన ఆవోపా నూతన భవనాన్ని ఆవోపా రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్ ప్రారంభించనున్నారు. ఆవోపా సభ్యులకు ఆర్యవైశ్య బంధు మిత్రులకు ఆదివారం 4న మన అవోపా (ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) భవనం ప్రారంభోత్సవం జమ్మికుంట ( ఆబాది ) నందు రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్‌చే ప్రారంభం చేయనుండగా సభ్యులు, కుల బాంధవులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ముఖ్య అతిథిగా జమ్మికుంట మున్సిపాలిటీ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, ఇతర ఆవోపా నాయకులు పాల్గొంటున్నారు. మన ఆవోపా సభ్యులు ఆర్యవైశ్య మిత్రులందరూ, కుటుంబ మిత్ర సపరివార సమేతంగా కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని అధ్యక్షులు కెఆర్‌వి నర్సయ్య కోరారు.

## వాగేశ్వరీలో మూడు రోజుల ధ్యాన శిబిరం

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో గల వాగేశ్వరి డిప్లొమా కళాశాలలో హెల్ఫ్‌ఫుల్‌నెస్ సంస్థ ఆధ్వర్యంలో మూడు రోజుల ధ్యాన శిబిరాన్ని నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ డాక్టర్ గంద్ర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... హృదయం ప్రశాంతంగా ఉంటే మనసు అనుకున్న లక్ష్యాలను కేంద్రీకరించడంలో సులభంగా ఉంటుందని, అది వారి చదువులో ఏకాగ్రత సాధించుటకు, జీవితకాలం ఉన్నతంగా ఎదుగుటానికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల జాయింట్ సెక్రటరీ డాక్టర్ జి. శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు బి. వినోద్, సిహెచ్ ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ సి. హెచ్. శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్నను దర్శించుకున్న సిమెంట్ ఫ్యాక్టరీ ప్రతినిధులు రాకేష్, అశోక్

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలం పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని ఓరియంటల్ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రతినిధులు రాకేష్, అశోక్‌లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు భవాని వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సిమెంట్ ఫ్యాక్టరీ ప్రతినిధులు రాకేష్, అశోక్, డీలర్ అడిగొప్పుల సంతోష్‌లు స్వామివారికి గోడ గడియారం బహూ కరించారు. అనంతరం సిమెంట్ ఫ్యాక్టరీ ప్రతి నిధులకు జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమార స్వామి, భూమన్న, స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.



## ఘనంగా శ్రీకాంతచారి వర్ధంతి వేడుకలు

*శంకరపట్నం, ప్రభాత వార్త:*



శంకరపట్నం మండల కేంద్రంలో శనివారం తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన శ్రీకాంత్ చారి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శ్రీకాంతాచారి తెలంగాణ ఉద్యమంలో వీర మరణం పొందినట్లు వారు గుర్తు చేశారు. శ్రీకాంతచారి కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోకపోవడం బాధాకరమని అన్నారు. ప్రజా ఉద్యమంలో కీలకపాత్ర పోషించి తెలంగాణ ఉద్యమంలోనే తొలి వీర మరణం పొందిన వీరునిగా వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంతాచారి వర్ధంతి కమిటీ చైర్మన్ ఊకంటి మధుకర్, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జకోజు రమేష్, చాందా చారి, వొడ్నాల సత్యం, ప్రసాద్, రవి, సుధాకర్, సతీష్, స్వామితో పాటు విశ్వకర్మ సంఘం నాయకులు, పాల్గొన్నారు.

## శ్రీకాంతచారి ఆత్మ గోశిస్తున్నది

**-- వోపా మానకొండూరు అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి**

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*



తెలంగాణ అమరుల ఆశయాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న సిఎం కేసీఆర్ తీరుతో తెలంగాణ మలిదశ ఉద్యమ వీరుడు కాసోజు శ్రీకాంతచారి ఆత్మ గోశిస్తున్నదని కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గ వోపా (విశ్వ బ్రాహ్మణ ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణాలు అర్పించిన శ్రీకాంత చారి వర్ధంతి సందర్భంగా ఎల్ఎండిలోని బ్రహ్మేంద్రస్వామి ఆలయం ఆవరణలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణత్యాగం చేసిన శ్రీకాంతచారి కుటుంబానికి గాని, ఆయన జాతీయులకు గానీ కేసీఆర్ ఎటువంటి ప్రయోజనం చేయ లేదని ఆరోపించారు. అమరులు బలిదానాల చరిత్రపై తెలంగాణ వ్యతిరేకులు రాజ్యమేలుతున్నారని అన్నారు. వోపా నియోజకవర్గ కార్యదర్శి చిలుముల వెంకటేశ్వర్లు, సభ్యులు రావుల సత్యనారాయణ, తుమోజు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న ఆలయానికి సిఎం నిధులు కేటాయించాలని పూజలు

*మల్యాల, ప్రభాత వార్త:*



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి సిఎం కేసీఆర్ నిధులు కేటాయించాలని మల్యాల మండల బిజెపి నాయకులు కోరారు. ఈ సంద ర్భంగా వారు శనివారం కొండగట్టుకు తరలివెళ్లి ఆలయంలో శ్రీ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 7న జగిత్యాల జిల్లా పర్యటనకు వస్తున్న సిఎం కేసీఆర్ ఈసారైనా కొండగట్టు ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఇందుకు ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని వారు కోరారు. యాదాద్రి, వేములవాడ తరహాలో అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామన్నా పాలకులు ఒక్క పైసా ఇవ్వలేదని, సిఎం జగిత్యాల సభలో కొండగట్టుకు నిధులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేకుంటే స్థానిక ఎమ్మెల్యేను అడుగడుగునా అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రావణ్, మల్లేశం, రాజశేఖర్, రాజు రెడ్డి, వినోద్, రాములు, గంగాధర్, చక్రం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కిక్ బాక్సింగ్‌లో సిల్వర్ మెడల్ సాధించిన విద్యార్థి

*మల్యాల, ప్రభాత వార్త:*

హర్యానా రాష్ట్రంలో జరుగుతున్న జాతీయస్థాయి బాలికల కిక్ బాక్సింగ్ సబ్ జూనియర్ స్థాయి పోటీల్లో మల్యాల మండల కేంద్రానికి చెందిన దుబ్బాక శ్రీజ అనే విద్యార్థి అత్యంత ప్రతిభ ప్రదర్శించి సిల్వర్ మెడల్ సాధించింది. మల్యాలకు చెందిన దుబ్బాక రమేష్ కూతురు శ్రీజ స్థానిక అల్ఫోర్స్ విద్యాసంస్థలో 8వ తరగతి చదువుతోంది. ఇటీవల రాష్ట్రం నుండి జాతీయస్థాయి సబ్ జూనియర్ బాలికల కిక్ బాక్సింగ్ పోటీలకు ఆరుగురు ఎంపిక కాగా అందులో ఇదే పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు కూడా ఎంపికయ్యారు. ఈ క్రమంలో శ్రీజ శనివారం జరిగిన పోటీల్లో తెలంగాణ రాష్ట్రంలో సిల్వర్ మెడల్ సాధించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.



## దివ్యాంగులు చదువుకు, ఎదుగుదలకు దూరం కావద్దు


*మల్యాల, ప్రభాత వార్త:*



దివ్యాంగులు ఎట్టి పరిస్థితుల్లో చదువుకు, ఎదుగుదలకు దూరం కాకూడదని ప్రభుత్వం ఏర్పాటు చేసిన భవిత కేంద్రాల ద్వారా అందిస్తున్న ప్రత్యేక బోధన సద్వినియోగం చేసుకోవాలని ముత్యంపేట సర్పంచ్ బద్దం తిరుపతి రెడ్డి అన్నారు. శనివారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మల్యాల మండలం ముత్యంపేట పాఠశాలలో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పాఠశాలకు నడిచి వెళ్ళలేని పిల్లలకు తగు పరికరాలను కూడా సర్వశిక్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటి వద్దకు అందిస్తుందని ఎంఈఓ శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పిలు, శ్రీశైలం, అర్చన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని సన్మానించిన టిఆర్ఎస్ నాయకులు

*జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:*



ఎమ్మెల్సీగా పదవీ బాధ్యతలు చేపట్టి విజయవంతంగా సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డిని మాచనపల్లి మాజీ సర్పంచ్ పర్లపల్లి రమేష్ బొకే అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు దయ్యాల శ్రీనివాస్, దొంత రమేష్, భోగం వెంకటేష్, పర్లపల్లి అశోక్, చందమల్ల బాబు పాల్గొన్నారు.

## ఓదెలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం

**-- దివ్యాంగుల పట్ల ప్రేమ, దయ ఉండాలి**

**-- ఎంపిపి రేణుక దేవి**

*ఓదెల, ప్రభాత వార్త:*

విద్యా వనరుల కేంద్రం ఓదెలలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి కునారపు రేణుక దేవి, ఎంపిడిఓ జి. సత్తయ్య, ఎంఈఓ ఏ. రాజయ్యలు పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... దివ్యాంగుల విద్యార్థుల పట్ల ప్రేమ, దయ ఉండాలని, వారి జీవితంలో ఉన్నత స్థాయికి నిరంతరం ప్రోత్సహించాలని, మూగ జాతీయ మూగ పేరు గాంచిన గొప్ప చరిత్ర వీరు ఎదిగేందుకు సమాజంలోని ప్రతి ఒక్కరు తోడ్పాడాలని వారన్నారు. అనంతరం దివ్యాంగులకు బహుమతులు అందజేశారు.

## మామిడి ఆకులపై అరుదైన జాతి పురుగు ప్రత్యక్షం

*మల్యాల, ప్రభాత వార్త:*

మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో ఓ మామిడి చెట్టు ఆకులపై అరుదైన జాతి పురుగు ప్రత్యక్షమైంది. ఇది ఆకుపచ్చ రంగు కలిగి సన్నని ఈకలతో కప్పుకుని చూడ ముచ్చటగా ఉండే విధంగా మామిడి ఆకులోనే మిలితమై పోయింది. ఆ అరుదైన పురుగు మాజీ ఎంపిపి దారం ఆదిరెడ్డి ముందుగల మామిడి చెట్టుపై కనిపించగా స్థానికులు దాన్ని తిలకిస్తున్నారు.



## విద్యా వ్యవస్థను పటిష్ట పర్చాలి



బోథ్, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడక ముందు విద్యా వ్యవస్థ అధోగతి పాలైందని చెప్పే కేసీఆర్ తెలంగాణ వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థను అదో గతిపాలు చేయడం జరిగింది. గత రెండు సంవత్సరాల నుంచి కరోనాతో విద్యావ్యవస్థ కుంటు పడింది. కరోనా తర్వాత రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టపర్చడంలో విఫలమైందని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజక వర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. ఏ పాఠశాలలో చూసిన విద్యార్థులు అధిక సంఖ్యలో ఉన్నారని, ఉపాధ్యాయులు లేక విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని, మండలంలోని పాఠశాలలను తీసుకుంటే బోథ్ ప్రభుత్వ పాఠశాలలో 37 మంది పదో తరగతి విద్యార్థులు ఉన్నారన్నారు. అందులో ఎస్ఏ సోషల్ ఖాళీగా ఉందని, అదేవిధంగా సొనాల పాఠశాలలో 600 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో 117 మంది పదో తరగతి విద్యార్థులు అందులో సోషల్, తెలుగు, బయోసైన్స్ ఫిజికల్‌సైన్ ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, అలాగే మర్లపల్లిలో పదో తరగతిలో 18 మంది విద్యార్థులు ఉండగా, ఇందులో తెలుగు సోషల్ హిందీ, ఉపాధ్యాయ పోస్టు లేవు. ఇలా ఉంటే విద్యార్థులు చదువులు ఎలా కొనసాగిస్తూ పరీక్షలు రాస్తారని, ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి విద్యార్థులకు సరైన విద్యను అందించాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కుర్మే మహేందర్, జిల్లా అధికార ప్రతినిధి చంటి తదితరులు పాల్గొన్నారు.



## ఆదిలాబాద్ వార్త

## మతిస్థిమితం కోల్పోయి బావిలో పడి యువకుడి మృతి

ఆదిలాబాద్, ప్రభాతవార్త: మతిస్థిమితం కోల్పోయి బావిలో పడి యువకుడి మృతి చెందిన సంఘన తలమడుగు మండలంలోని రుయి గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే తలమడుగు మండలంలోని రుయి గ్రామ పంచాయతీకి చెందిన మోహితే జీవన్ (22) తండ్రి వినోద్ గత సంవత్సరం బైక్ ప్రమాదంలో గాయపడ్డాడు. యువకుడు మతిస్థిమితం కోల్పోవడం జరిగిందని, ఈ ఏడాదిలో పలు సందర్భాలలో ఆత్మహత్య ప్రయత్నానికి కూడా పాల్పడే వారని, అయితే శుక్రవారం సాయంకాలం బయటకి వెళ్లిన యువకుడు రాత్రి అవుతున్నా రాకపోవడంతో తల్లిదండ్రులు పలు చోట్లలో గాలించగా, దొరకకపోవడంతో ఉదయం గ్రామానికి సమీపంలో గల ఓ బావిలో పడిపోయి ఉండడాన్ని స్థానికులు చూసి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని బయటకు తీసి జీవన్‌గా నిర్ధారించినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై గంగాధర్ పేర్కొన్నారు.

## ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలి

సిరికొండ, ప్రభాతవార్త:



18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ సర్పరాజ్ నాయబ్ అన్నారు. శనివారం మండలంలోని సుంకిడి, సోంపల్లి గ్రామాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు, అధికారులు పాల్గొన్నారు.

## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

సిరికొండ, ప్రభాతవార్త:



మండలంలో సాధారణ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈసమావేశం ఎంపీపీ పెందూర్ అమృత్‌రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈసమావేశానికి అటవీ, వ్యవసాయ, రెవెన్యూ, మిషన్ భగీరథ, వైద్య, విద్య శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులను ప్రజాప్రతినిధులు పలు సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. అధికారులు సమాధానాలు ఇస్తూ అభివృద్ధిలో తమ వంతు కృషి ఉంటుందని పేర్కొన్నారు. ఈసమావేశంలో జడ్పీటీసీ కుంరం చంద్రకళ, ఎంపీటీసీలు , సర్పంచ్‌లు ఎంపీఓ హాతుల్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

## రైతు హక్కుల సాధన సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సురేందర్‌రెడ్డి

జైనథ్, ప్రభాతవార్త:



తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి ఆదిలాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి నియమితులయ్యారు. జైనథ్ మండలం కామాయి గ్రామానికి చెందిన కేతిరెడ్డి సురేందర్‌రెడ్డిని సమితి జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మ ప్రేమ్‌సాగర్, బాలు నియామక పత్రాన్ని విడుదల చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన రైతుల సమస్యలపైన పోరాటాలను కొనసాగిస్తామని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలకు కమిటీలను త్వరలో ఎన్నుకుంటామని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ యాదవ్ ఉన్నారు.

## ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం

నేరడిగొండ,ప్రభాతవార్త: కలెక్టర్, ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు ఈనెల 4న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా బీఎల్ఓలు, వీఆర్ఏలు పంచాయతీ కార్యదర్శులు అందరూ అందుబాటులో ఉంటారని తెలిపారు. యువకులు, డ్వాక్రా మహిళలు, సర్పంచులు, ఎంపీటీసీలు, అన్ని పార్టీల రాజకీయ నాయకులు అందరూ కలిసి తమ పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అర్హత గల పౌరుల వద్ద నుంచి ఫారం 6, 7,8 తీసుకొని ఓటరు నమోదుకు సహకరించాలని మండల తహసీల్దార్ తెలిపారు.

## దేశ దేశాల కరెన్సీ, నాణేల ప్రదర్శన

బోథ్, ప్రభాతవార్త:



బోథ్ మండలంలోని గుట్టపక్కతండా ప్రాథమిక పాఠశాలలో నవ నిర్మాన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు వివిధ దేశాల యొక్క నాణేలను, కరెన్సీలను విద్యార్థులకు వివరిస్తూ ప్రదర్శించడం నిర్వహించారు. సుమారు 27 దేశాలకు చెందినటువంటి నాణేలను, కరెన్సీలను, ఆయా సందర్భాలలో విడుదల చేసినటువంటి తపాల బిల్లలను విద్యార్థులకు చూపించడంతో పాటు మనదేశంలో శతాబ్దం క్రితం వాడుకలో ఉన్న అనా పైసా నాణేలను గురించి వివరించడం జరిగింది. వివిధ సందర్భాలలో విడుదల చేసిన నాణేలను, మన దేశంలో ఇంతకు క్రితం, ఇప్పుడు వాడుకలో ఉనన కరెన్సీలను కూడా విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కోస్మెట్ శుద్ధోదన్, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, కోశాధికారి శ్రీరామ్ విజయ్, రమణ, పాఠశాల ఉపాధ్యాయులు ఇల్ల దీపక్ తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులను పరిశీలించిన అదనపు జిల్లా కలెక్టర్

జైనథ్, ప్రభాతవార్త:



మండలంలోని కాన్పమేడిగూడ రోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను అదనపు కలెక్టర్ నటరాజ్ పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. చదువు పట్ల శ్రద్ధ వహించాలన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలని అని సూచించారు. విద్యార్థుల సామర్థ్యాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఓటరు నమోదులో భాగంగా 45,46 వ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. మన ఊరు మనబడిలో భాగంగా జరుగుతున్న పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి లక్ష్మణ్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యవాన్ బిక్కే, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొనిగెల నారాయణ, పాఠశాల యాజమాన్యకమిటీ చైర్మన్ పోలవేణి ఆడెల్లు, బేతం సంతోష్, దేవిదాస్, పవన్, ఛత్రపతి, ప్రకాష్, పెంటపర్తి ఊశన్న, బీఎల్ఓ స్వప్న, సోయం రవీందర్, గ్రామపెద్దలు రాజారాం, కుంచెల శంకర్ పాల్గొన్నారు.


వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్లలో అనుభవం కలిగిన విలేకరులు కావలెను
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
మంచిర్యాల జిల్లా: దండేపల్లి, జైపూర్, భీమారం, వేమనపల్లి, రామకృష్ణాపూర్, కాసిపేట, నెన్నెల, భీమిని, తాండూర్
ఆసిఫాబాద్ జిల్లా: ఆసిఫాబాద్ , సిర్పూర్ (యు), రెబ్బెన, లింగాపూర్
నిర్మల్ జిల్లా: మామడ, కడం, బైంసా, కుంటాల, సోన్
ఆదిలాబాద్ జిల్లా: ఉట్నూర్, బేల, గుడిగూడ, తలమడుగు, మావల, బజార్ హత్నూర్
సంప్రదించాల్సిన చిరునామా
జాగు వెంకటరత్నం
రిజనల్ మేనేజర్, వరంగల్
సెల్ : 8008003364, 7780374921
బ్యూరో ఇంఛార్జి
సెల్ : 8886180180

# అప్పుడు లేని రూల్స్ ఇప్పుడెలా వచ్చాయ్..?

### - రెవెన్యూ ఆఫీసర్లను అడ్డుకున్న రియల్టర్లు



నిర్మల్ జిల్లా ప్రతినిధి/ ప్రభాతవార్త : ఎన్నో ఏళ్లుగా లేని రూల్స్.. ఇప్పటికిప్పుడు ఎలా సృష్టిస్తున్నారని తమ కడుపులపై కోతలు పెట్టవద్దని రియల్టర్లు రెవెన్యూ ఆఫీసర్లను అడ్డుకున్నారు. అక్రమ వెంచర్లపై ఆఫీసర్లు గత కొన్ని రోజులుగా కొరడా ఝులిపిస్తున్న విషయం తెలిసిందే. శనివారం భైంసా మండలం ఖద్గాం శివారులో వేదం స్కూల్ పక్కన వెలిసిన వెంచర్లలో హద్దులను తొలగించేందుకు ఆఫీసర్లు వచ్చారు. దీంతో రియల్టర్లు అక్కడికి చేరుకుని ఆఫీసర్లను అడ్డుకున్నారు. కలెక్టర్ ఆదేశాలు ఎలా ఉన్నాయో... తమకు కాపీ చూపించాలంటూ డిమాండ్ చేశారు. కలెక్టర్ వచ్చి తమ సమస్యలు వినాలని, ఎన్నిసార్లు కలెక్టర్ ఆఫీస్‌కు వెళ్లినా కలెక్టర్ పట్టించుకోవడం లేదని వాపోయారు. తెలంగాణలో ఎక్కడా లేనివిధంగా కేవలం నిర్మల్ జిల్లాలోనే వెంచర్లను ఎందుకు తొలగిస్తున్నారో ఆఫీసర్లు చెప్పాలన్నారు. కలెక్టర్ వచ్చే వరకు వెంరచ్లను తొలగించలేది లేదని చెప్పడంతో ఆఫీసర్లు వెను దిరిగి పోయారు. రెండ్రోజుల దాకా సమస్యను పరిష్కరించాలని, లేనియెడల వెంచర్ల యజమానులంతా కలిసి ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. ఒక్కో వెంచర్లలో లక్షల డబ్బులు వెచ్చించామని తీరా ఇప్పుడు ఆఫీసర్లు వచ్చి తొలగిస్తామంటే అంత డబ్బులు నష్టపోయి రోడ్డున పడాల్సి వస్తుందని, అప్పుడు తమకు ఆత్మహత్యలే దిక్కని వెంచర్ల యజమానులు అరవింద్, సంతోష్, తదితరులు తమ గోడును వెళ్లబోసుకున్నారు.

### శ్రీలక్ష్మీ నారాయణస్వామిని దర్శించుకున్న

## శాసనసభ చిత్ర నటుడు ఇంద్రసేన

జైనథ్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామిని శాసనసభ చిత్ర నటుడు ఇంద్రసేన దర్శించుకున్నారు. శనివారం ఉదయం జైనథ్ శ్రీలక్ష్మీ నారాయణ స్వామి ఆలయాన్ని సందర్శించారు. ఆలయానికి వచ్చిన నటునికి అర్చకులతో పాటు ఎంపీపీ గోవర్ధన్,, రైతుబంధు మండల కో ఆర్డినేటర్ లింగారెడ్డి, ఆలయ చైర్మన్ పి వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ ఆడేల్లు, నాయకు లక్ష్మన్నయాదవ్ ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రైతు సమితి మండల అధ్యక్షులు లింగారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పుంద్రు వెంకటరెడ్డి హీరోను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా హీరో ఇంద్రసేన మాట్లాడుతూ తాను నటించిన శాసనసభ చిత్రం విజయవంతం కావాలని దేవుని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ పురాతన ఆలయాన్ని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

## ఒకటవ పట్టణ సీఐగా కటకం సత్యనారాయణ

ఆదిలాబాద్, ప్రభాతవార్త: ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో నూతన సీఐగా కటకం సత్యనారాయణ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ పట్టణంలోని శాంతిభద్రతలపై ,అసాంఘిక కార్యక్రలాపాలుపై, పట్టణంలోని ట్రాఫిక్ ప్రత్యేక శ్రద్ధతో దృష్టి సారించి వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలియజేశారు.

## ఘనంగా గీతా జయంతి వేడుకలు

నేరడిగొండ,ప్రభాతవార్త:



విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్, హిందూ వాహిని ఆధ్వర్యంలో నేరడిగొండ మండల కేంద్రంలో గీతా జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఇటీవల నూతనంగా మండలానికి వచ్చిన ఎస్సై సాయన్నను సన్మానించి ఆయనకు భగవద్గీతను బహుకరించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శాంతిభద్రల పరిరక్షణ కోసం తమకు సహరించాలన్నారు. సన్మానించిన వారిలో మండల అధ్యక్షుడు గోవర్ధన్, ఉపాధ్యక్షుడు లింగాల సంతోష్‌గౌడ్, హిందూ వాహని మండల అధ్యక్షుడు సోలంకి సాయి కిరణ్, భజరంగ్ దళ్ మండల అధ్యక్షుడు పెరుమండ్ల సురేష్, కార్యకర్తలు సాబ్లే సంతోష్‌సింగ్, గంగారెడ్డి, రాజశేఖర్, సుధాకర్, దీపక్, మధు, జైసింగ్, దర్బార్ సింగ్, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గీతా జయంతి

నిర్మల్ జిల్లా ప్రతినిధి/ ప్రభాతవార్త :



భైంసా పట్టణంలోని గుజిరిగల్లీ శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో శనివారం రోజు గీతా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భగవద్గీత చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. జీవనసారాన్ని, కర్తవ్య బోధనను, శాశ్వత సత్యాన్ని, జీవన విలువలను ప్రభోధించే భగవద్గీతను విద్యార్థులకు బోధిస్తే నైతిక విలువలున్న సమాజాన్ని నిర్మించవచ్చని పలువురు వక్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీరాముల గంగాధర్, పద్మమోహన్, సాయినాథ్ ఎర్రవార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గీతా జయంతి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం భగవద్గీత జయంతి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు కార్యక్రమాలు నిర్వహించారు. భగవద్గీతను ప్రతి ఒక్కరూ చదవాలని ఆలయ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కళ్యాణ్‌కుమార్, మంతెన శ్రీకాంత్, అశోక్, నరేందర్‌రెడ్డి, ప్రేమేందర్, భూమన్న, స్వామి, నరేష్‌లు ఉన్నారు.

## గిరిజన యువకుడి చికిత్సకు చేయూత

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



తలమడుగు మండలంలోని సకినాపూర్ గ్రామ పంచాయతీ చెందిన కడపల్లి గ్రామ వాసి కొడపా రమకాంత్(15) లీవర్ వ్యాధితో బాధ పడుతున్నాడు. ఆ కుటుంబం ఆర్థికంగా లేకపోవడంతో తలమడుగు మండల జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి వారి మిత్రులను సాయం కోరగా వెంటనే స్పందించిన వైశ్య వ్యాపారస్తులు జావాజి ప్రకాష్, సాయిని చంద్రశేఖర్ రంగ మదన్‌మోహన్‌లు కలిసి శనివారం రూ.25వేలు ఆర్థిక సాయం అందజేశారు. వారితో పాటు ఎంపీపీ కళ్యాణం లక్ష్మీ రాజేశ్వర్, రుయ్యాడి ఎంపీటీసీ సుష్మిత రమేశ్‌రెడ్డిలు సహాయపడ్డారు. ఢిల్లీలోని హరిద్వార్‌కి పై చికిత్సల కోసం వెళ్లే ప్రయాణ ఖర్చులకు రూ.10వేలు ఇస్తానని జడ్పీటీసీ కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మారుతి, జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, నాయకులు వెంకన్నయాదవ్, రమేశ్‌రెడ్డి, రాజేశ్వర్ పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## ఇచ్చిన మాటకు డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇయ్యండి

నిర్మల్ జిల్లా ప్రతినిధి/ ప్రభాతవార్త :



రెవెన్యూ ఆఫీసర్లు ఇచ్చిన మాట ప్రకారం తవను ఆదుకోవాలని బాధిత పేదలు కోరారు. శనివారం ఆర్డీవో కెవివి రవికుమార్, తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డిలకు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. 14వ వార్డులో ఉన్న మేము గతంలో వార్డు 2లో ఉండేవాళ్లమని, 50 మందికి బొర్ర గణేష్ శివారులో గవర్నమెంట్ ప్లాట్లు ఇచ్చిందన్నారు. డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్ల కోసం ఈ ప్లాట్లన్నీ ఇస్తే డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లలో మొదటి ప్రాధాన్యత ఇస్తామని హామీనిచ్చినట్లు పేర్కొన్నారు. ఇచ్చిన మాట ప్రకారం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు తమకు కేటాయించిన తర్వాతనే మిగతా వారికి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇందులో బాధితులు ముత్యం, పురుషోత్తం, నవీన్, సాయి, జనసేన లీడర్ సుంకెంట మహేష్‌బాబు, తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు అందజేత

ఆదిలాబాద్, ప్రభాతవార్త:



ఆదిలాబాద్ మండలంలోని లోహర గ్రామ ప్రభుత్వ పాఠశాలకు చెందిన75 మంది విద్యార్థులకు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర స్పెషల్ అసిస్టెంట్ కాడే స్వామి రూ.50వేల విలువ గల స్వెట్టర్లు, బ్యాగ్‌లు, బుక్స్, పెన్నులు, పెన్సిలను ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగురామన్న ముఖ్య అతిథిగా హాజరై పంపిణీ చేశారు. ఈసందర్భంగా కాడే స్వామి చేస్తున్న సామాజిక సేవను కొనియాడారు. తలమడుగు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పంపినీ చేసి, ఈరోజు లోహరలోని పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేయడం అభినందనీయమని కాడే స్వామిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ ప్రహ్లాద్, ఎంపీపీ గంద్రత్ రమేశ్, డిప్యూటీ మేనేజర్ పణింద్ర, మాల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు సూరం భగవాండ్లు, నల్ల రాజేశ్వర్, ఎలుగు గంగన్న, కాడే రామన్న, రాఘువేంద్ర నేతుల గంగన్న పాల్గొన్నారు.

## తెలుగు దేశం పార్టీ యూత్ అధ్యక్షులతో ప్రత్యేక సమావేశం

ఆదిలాబాద్,ప్రభాతవార్త:



హైదరా బాద్‌లో శనివారం తెలుగు దేశం పార్టీ జిల్లా పార్లమెంట్ యూత్ ప్రెసిడెంట్ లతో పార్టీ కార్యాలయంలో విస్తృ స్థాయి సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ జిల్లా పార్లమెంట్ ప్రెసిడెంట్ గాలిపెల్లి నాగన్న హాజరయ్యారు. ఆదిలాబాద్‌లోని పలు సమస్యల గురించి చర్చించారు. రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరపున 40శాతం యూత్‌కే ఎమ్మెల్యే టికెట్లు ఇస్తామని రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ పేర్కొన్నారు.

# నూతన ఓటర్ల నమోదుకు ఈనెల 8 వరకు చివరి అవకాశం

### .. కలెక్టర్ రాహుల్‌రాజ్

ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త) :

నూతన ఓటర్ల నమోదుకు ఈనెల 8 చివరి అవకాశం అని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ సూచించారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఓటరు నమోదు కార్యక్రమంపై జర్నలిస్టులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జిల్లాలో నూతనంగా నమోదు చేసుకునే వారు, గతంలో నమోదై ప్రస్తుతం పేర్లు లేని వారు ఈ ఓటరు అవగాహన సదస్సులో నమోదు చేసుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా శని, ఆదివారాలు నూతన ఓటర్ల నమోదు కోసం ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దీనిలో భాగంగా 2023 జనవరిలోపు 18 ఏళ్లు నిండిన వారు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ఇతర ప్రాంతాల నుండి వచ్చి జిల్లాలో నివాసం ఏర్పరుచుకున్న వారు, జిల్లాకు చెందిన ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారు కూడా ఓటరు హక్కు నమోదు చేసుకోవడానికి అర్హులన్నారు. ఆ ఓటరుకు రెండు చోట్ల ఓటు ఉండకూడదని వెల్లడించారు. జిల్లాలో వందశాతం ఓటరు నమోదు ప్రక్రియ చేసే విధంగా ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు. ఓటరు గుర్తింపు కార్డు ఉంటే ఓటు హక్కు ఉన్నట్లు కాదని, ఓటరు లిస్టులో పేరు ఉంటేనే ఓటు వేయడానికి అర్హులన్నారు. దీని కోసం ఆదివారం నిర్వహించే ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో ఓటర్ల లిస్టును బీఎల్‌ఓల వద్ద అందుబాటులో ఉంటుందన్నారు. లిస్టులో పేరు లేని వారు మళ్లీ నమోదు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎన్నిక సంవత్సరంలో అడుగుపెట్టామని దీనిలో భాగంగా ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువ కలిగి ఉంటుందన్నారు. అదే విధంగా ఓటరు కార్డును ఆధార్ కార్డుతో లింక్ చేసుకోవాలని సూచించారు. అనంతరం విలేకరులతో కలిసి అవగాహన కార్యక్రమానికి సంబంధించిన ఫ్లెక్సీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాజేశం, ఇంచార్జి డీఆర్‌ఓ రాజేశ్వం, ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అర్హులైన రైతులు ఈ-కేవైసి తప్పక చేయించుకోవాలి

### ... డబ్బా గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఈ-కేవైసి చేయించిన ఏఓ రామకృష్ణ

### ... రవీంద్రనగర్‌లో వరిధాన్యం కొనుగోలు కేంద్రం సందర్శన

చింతలమానేపల్లి,(ప్రభాతవార్త) :

చింతలమానేపల్లి మండలంలోని డబ్బా గ్రామంలో శనివారం చింతలమానేపల్లివ్యవసాయాధికారి రామకృష్ణ రైతుల ఇంటింటికి వెళ్లి ఈ-కేవైసి చేసుకున్నారా లేదా అని తెలుసుకుని చేసుకోవాని వారికి ఈ-కేవైసి చేయించారు. ఈ సందర్భంగా ఏఓ రామకృష్ణ మాట్లాడుతూ ప్రధాన మంత్రి కిసాన్ సన్మాన్ నిధి పథకం ద్వారా లబ్ది పొందే రైతులు తప్పకుండా ఈ-కేవైసీ చేసుకోవాలని సూచించారు. అర్హులై ఉండి ఈ-కేవైసీ చేసుకోవడానికి మీసేవా సెంటర్ లేదా గ్రామ ఏఈఓల వద్దకు వెళ్లి చేసుకోవాలని ఈ-కేవైసి చేసుకోని రైతులు 13వ విడత కింద రూ. 2వేలు జమ చేయడం జరగదని తెలిపారు. అర్హులైన రైతులు గడువులోగా ఈ-కేవైసి చేసుకోలని సూచించారు.

**రవీంద్రనగర్ వరిధాన్యం కొనుగోల కేంద్రం సందర్శన**

మండల కేంద్రంలోని రవీంద్రనగర్‌లో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం మండల వ్యవసాయాధికారి రామకృష్ణ సందర్శించారు. కొనుగోలు కేంద్రంలో తేమశాతం పరిశీలించి ఈ సందర్భంగా రైతుల పలు సందేహాలను నివృత్తి చేశారు. ఏఈఓలు రైతులకు అందుబాటులో ఉండి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు శ్వేత, కృపామణి, సెంటర్ ఇంచార్జి సయ్యద్ అమీర్ హుస్సేన్, రైతులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు

కాగజ్‌నగర్‌టౌన్,(ప్రభాతవార్త) :

కాగజ్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం తెలంగాణ సాహిత్య అకాదమి సౌజన్యంతో తెలంగాణలోని 12679 గ్రామాల సమగ్ర చరిత్రను గ్రంథస్తం చేయడంలో భాగంగా అధ్యాపకులకు, విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు మన ఊరు మన చరిత్ర జిల్లా కోఆర్డినేటరన, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డి. లక్ష్మీనర్సింహం తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామ చరిత్రల నిర్మాణంలో భాగస్వాములు కానున్నట్లు తెలిపారు. మన ఊరు మన చరిత్రలో భాగంగా ప్రతీ విద్యార్థి తమ గ్రామానికి సంబంధించిన దాదాపు 50 రకాల సమాచారం సేకరించి కళాశాలలో సమర్పించాలని సూచించారు. గ్రామ నేపథ్యం, ఆవిర్భావం, వనరులు, వృత్తులు,పంటలు, చారిత్రక స్థలాలు, దేవాదాయాలు తదితర విషయాలను పరిశోధనాత్మకంగా సేకరించి సమర్పించాలని సూచించారు. అనంతరం కళాశాల కోఆర్డినేటర్ డి.జనార్దన్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి తప్పకుండా గ్రామ వివరాలను ఒక క్రమపద్ధతిలో నమోదు చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు గ్రామం గురించి పూర్తి వివరాలు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజు, అధ్యాపకులు వెంకటేశం, టేమాజీ, శారద, పాల్గొన్నారు.




# పేదింటి ఆడబిడ్డలకు వరం కళ్యాణలక్ష్మి,షాదిముబాకర్

### ... ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

కాగజ్‌నగర్,(ప్రభాతవార్త) :

పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం వరంలా మారిందని సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో కాగజ్‌నగర్ మండలంలోని లబ్దిదారులకు 87 కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసిఆర్ సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలు చేస్తున్నారని అన్నారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం పెళ్లిళ్లు చేసుకున్న ఎంతో మంది పేదింటి కుటుంబాలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందని అన్నారు. లబ్దిదారులు చెక్కులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు సీఎం లబ్దిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు సిద్దిక్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్‌కుమార్, ఎంపిపి చీపిరివెట్టి శంకర్, టీఆర్‌ఎస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు జాకీర్ షరీఫ్, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, రెవెన్యూ శాఖ అధికారులు, నాయకులు, పాల్గొన్నారు.



# నూతన విద్యుత్‌శాఖ డీఈగా రాజశేఖర్

**కాగజ్‌నగర్,(ప్రభాతవార్త) :** విద్యుత్‌శాఖ కాగజ్‌నగర్ డివిజనల్ ఇంజనీర్‌గా శనివారం కెవి రాజశేఖర్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన నిర్మల్ జిల్లా అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌గా పనిచేసే పదోన్నతిపై డివిజనల్ ఇంజనీర్‌గా కాగజ్‌నగర్ వచ్చారు. కాగజ్‌నగర్ ఇంచార్జి డివిజనల్ ఇంజనీర్‌గా పనిచేసిన సంపత్‌కుమార్ డీఈగా పదోన్నతిపై ఆదిలాబాద్ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా వెళ్లారు. నూతన బాధ్యతలు స్వీకరించిన కాగజ్‌నగర్ డీఈ రాజశేఖర్‌ను అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ శ్రీనివాస్, ఏఏఓ తుకారం, యూనియన్ నాయకులు చంద్రశేఖర్, ఎమ్మాజి సతీష్, విలాస్, వెంకటేష్, శ్రీనివాస్, రమేష్, మురళి, ప్రతాప్, రామకృష్ణ, శ్రీరాములు, ప్రవీణ్, ఏఈలు సంతోష్, జగన్మోహన్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

# ఘనంగా దివ్యాంగుల దినోత్సవం

జైనూర్,(ప్రభాతవార్త) :

ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని జైనూర్ మండల కేంద్రంలో



శనివారం ఘనంగా జరుపుకున్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జైనూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి కుడ్మెత సుధాకర్ కేక్‌కట్ చేశారు. దివ్యాంగ విద్యార్థులకు స్వీట్లు పంచారు. ప్రతీ ఒక్కరు ఓ ప్రతిభను కలిగి ఉండాలని, ఉపాధ్యాయులు దివ్యాంగ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీస్తూ వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పీజీహెచ్‌ఎం జాధవ్ రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించాలి

**ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త) :** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని పలు గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే ఆత్రం సక్కును మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుత ఆసిఫాబాద్ మండలంలోని తుంపల్లి, అడ దస్నాపూర్ గ్రామాల ప్రజలు, నాయకులు కలిసి పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. అడ దస్నాపూర్ నుండి వాడి గోంది వరకు వంతెన నిర్మించాలని, గ్రామంలోని ఆలయంలోని షెడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, బాలన్‌పూర్ నుండి సమత గుండం, గోందు గూడా వరకు బీటీరోడ్డు మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా తుంపెల్లి పంచాయతీ నుండి గూడెం ఘాట్ వరకు రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తానని అన్నారు.

# ముదిరాజ్ గ్రామ అధ్యక్షుడిగా శంకర్

**ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త) :** ముదిరాజ్ గ్రామ అధ్యక్షుడిగా ఏట శంకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సెర్ల మురళీధర్, మండల అధ్యక్షుడు పులి సంతోష్ తెలిపారు. శనివారం మండలంలోని ఇప్పల్‌నవేగాం గ్రామంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన గ్రామ అధ్యక్షుడిని శాలువా కప్పి సన్మానించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో గ్రామ కమిటిలు వేసి గ్రామ అధ్యక్షులను ఎన్నుకుంటామని తెలిపారు. ముదిరాజ్‌ల ఐక్యతను బలోపేతం చేసే ందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముది రాజ్ ఆసిఫాబాద్ మండల ఉపాధ్యక్షుడు రాజేష్, రవి, నియోజకవర్గం ఇంచార్జి బాలేష్, సోషల్ మీడియా కో కన్వీనర్ మహేష్, గ్రామపెద్దలు, పాల్గొన్నారు.



## శిశుమందిర్‌లో ఘనంగా గీతా జయంతి వేడుకలు

ముథోల్,(ప్రభాతవార్త :

ముథోల్‌లోని శ్రీ సరస్వతి శివ మందిరంలో ఉన్న పాఠశాలలో గీతాజయంతి ఉత్సవాన్ని శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీమద్భగవద్గీత పుస్తకానికి పూల మాలలు వేసి పూజించారు. అనంతరం విద్యార్థులు గీతాపారాయణం చేశారు. పాఠశాల సమితి కార్యదర్శి ధర్మపురి సుదర్శన్ మాట్లాడుతూ శ్రీభగవద్గీత మహాభారతంలో ఒక భాగం అయినప్పటికి కురుక్షేత్ర రణరంగంలో సాక్షాత్తు శ్రీ కృష్ణ భగవానుని ముఖారవిందం నుండి వెలవడింది కాబట్టి ఇది ప్రత్యేక గ్రంథంగా పరిగణింపబడుతుందన్నారు. ఇది హిందువుల పవిత్ర గ్రంథం అని దీంట్లో 18 అధ్యాయాలు 700ల శ్లోకాలు ఉన్నాయని చెప్పారు. భగవంతుడి ఆత్మ స్వరూపుడని పేర్కొనడం జరిగిందని తెలిపారు నేడు ప్రపంచ దేశాలు భగవద్గీతను వారి భాషల్లోకి అనువాదించుకుని చదువుకుని అనుసరిస్తున్నారని,. అందుకే ఇది ప్రపంచానికి మార్గదర్శనం అయినదని తెలిపారు. ప్రతీ ఒక్కరు భగవద్గీతను చదివి అందులోని సారాంశాన్ని గ్రహించి ఉత్తమ వ్యక్తిగా తయారుకావాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి కంది మానాజి, సహ కార్యదర్శి వేదపాఠక్ నిశికాంత్, ప్రధానాచార్యులు సారధి రాజు, అకాడమిక్ ఇంచార్జి స్వప్న శర్మ, పోషకులు అశోక్, వినోద్, విశాల్, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ సరస్వతి విద్యాపీఠం హైదరాబాద్ ద్వారా నిర్వహింపబడిన బాలికా శక్తి సంగమ శివిరంలో ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబర్చిన రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన 10వ తరగతి విద్యార్థి శంకరోల్ల ఐశ్వర్యకు జ్ఞాపికను అందించి శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రజా సంగ్రామ యాత్ర విజయం ప్రజలదే

### ... బీజేపీ నాయకులు

ముథోల్,(ప్రభాతవార్త :

భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తలపెట్టిన ప్రజా సంగ్రామ యాత్ర ఊహించిన దాని కంటే రెట్టింపుగా విజయవంతం కావడం ముథోల్ నియోజకవర్గ ప్రజలదేనని బీజేపి మండల నాయకులు అన్నారు. ముథోల్ నియోజకవర్గ వ్యాప్తంగా బండి సంజయ్ మహాసంగ్రామ పాదయాత్ర విజయవంతం కావడం పట్ల నాయకులు, కార్యకర్తలతో శనివారం ముథోల్‌లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో ఊహించిన దాని కంటే రెట్టింపు విజయవంతం అయిందని అన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి అవగాహన కల్పించి భాజీ మెజారిటీతో కాషాయజెండా ఎగరవేయడమే మిగిలి ఉందని అన్నారు. ఇది ముమ్మాటికి ముథోల్ నియోజకవర్గ ప్రజల విజయమేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అనిల్, తాటివార్ రమేష్, ధర్మపురి సుదర్శన్, దశరథ్, కోరి సాయినాథ్, సప్పటోళ్ల పోతన్న తదితరులు పాల్గొన్నారు.



## ఓటరు నమోదు ప్రక్రియను పగడ్బందీగా చేపటాలి

### ... కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారుఖీ

ముథోల్,(ప్రభాతవార్త :

ఓటరు నమోదు ప్రక్రియను పగడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముషారఫ్ అలీ ఫారుఖీ అన్నారు. ప్రత్యేక ఓటరు సవరణ జాబితా-2023 రూపకల్పనలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ మాటేగాం, ముథోల్ మండలంలోని తరోడ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కేంద్రాలను అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడేతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత గల ప్రతీ ఒక్కరిని ఓటరు జాబితాలో పేర్లు నమోదు అయ్యేలా బూత్ లేవల్ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటరు నమోదు జాబితాను పరిశీలించారు. ఫారం 6,7,8లలో ఎన్ని నమోదు అయ్యాయని బీఎల్ఓలను అడిగి తెలుసుకున్నారు. జాబితా ప్రత్యేక సవరణ, కొత్త ఓటర్ల నమోదు, ఓటర్ జాబితాలో తొలగింపు ప్రక్రియను బీఎల్ఓల ద్వారా అడిగి తెలుసుకున్నారు. డిసెంబర్ 3,4తేదీల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. 18 సంవత్సరాలు దాటిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను డిజిటలైజేషన్ చేయాలని, ఎప్పటికప్పుడు వచ్చిన దరఖాస్తులు పరిశీలన చేసి చేర్పులు, మార్పులు చేయాలని అన్నారు. ఇంటింటికి వెళ్లి ఓటరు లిస్టులో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, బూత్ లేవల్ అధికారులు, పాల్గొన్నారు.

## చెకుముఖి ప్రతిభ పరీక్షలో దేగాం విద్యార్థుల ప్రతిభ

నిర్మల్‌రూరల్,(ప్రభాతవార్త :

జిల్లా స్థాయి చెకుముఖి ప్రతిభ పరీక్షల్లో దేగాం విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. నిర్మల్‌లో జరిగిన జిల్లా స్థాయి చెకుముఖి పరీక్షల్లో పాల్గొన్న దేగాం పాఠశాల విద్యార్థులు గీత, మేఘన, సింధుజ, పూజలకు ఈ పోటీల్లో ప్రథమ స్థానం రావడంతో పాటు జిల్లా స్థాయి సైన్స్ ఫేయిర్‌లో తృతీయ బహుమతి లభించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు యం. వినోద్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు గెలుపొందిన విద్యార్థులకు అదనపు కలెక్టర్ రాంబాబు హేమాంత్ బొర్కడే, డీఈఓ రవీందర్‌రెడ్డి చేతుల మీదుగా బహుమతులను ప్రధాన చేశారు. ఈ సందర్భంగా బహుమతి గెలుపొందిన విద్యార్థులను దేగాం గ్రామస్తులతో పాటు పలువురు అభినందించారు.



## ఆత్మవిశ్వాసంతో నైపుణ్యతను మెరుగుపర్చుకుని అభివృద్ధి సాధించాలి...

### - మంచిర్యాల జిల్లా కలెక్టర్ భారతి హోళ్లికేరి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో.....

దివ్యాంగులు తమలో ఉన్న లోపాన్ని అధిగమిస్తూ ఆత్మవిశ్వాసం, పట్టుదలతో తమలో ఉన్న నైపుణ్యతను మెరుగుపర్చుకుని అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ భారతి హోళ్లికేరి అన్నారు. శనివారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని మైనార్టీ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ బి.రాహుల్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి మనకు లోపాన్ని ఇచ్చినప్పుడు ఆ లోపాన్ని వేరే దారిలో మరింత శక్తివంతంగా భర్తీ చేస్తుందని, ఆ దిశలో వివిధ అంశాలలో మనకు కలిగిన నైపుణ్యాన్ని ఆత్మవిశ్వాసంతో మెరుగుపర్చుకుని ఆర్థికంగా అభివృద్ధి చెంది సమాజంలో ఉన్నతస్థాయికి ఎదిగి దివ్యాంగులు ఎందులోనూ తక్కువ కాదని తాము సాధించిన విజయం ద్వారా తెలియజేయాలని అన్నారు. సాధించాలనే నమ్మకం, కృషికి ఆత్మవిశ్వాసం తోడైతే లక్ష్యాలను అధిగమించడానికి అంగవైకల్యం అడ్డుకాదని నిరూపించేందుకు దివ్యాంగులు అన్ని రంగాలలో ముందంజలో ఉండే విధంగా ప్రభుత్వం అన్నివేళలా అండగా ఉంటుందని తెలిపారు. అనంతరం శారీరక వైకల్యం కలిగిన విద్యార్థికి లాప్‌ట్యాప్‌ను అందజేయడంతో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. దివ్యాంగ ఉద్యోగులను శాలువతో సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. దివ్యాంగులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి నరేందర్, జిల్లా సంక్షేమ అధికారి కె.చిన్నయ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అదనపు పిడి, డిసిపిఒ ఎన్.ఆనంద్, వివిధ దివ్యాంగ సంఘాల నాయకులు, వివిధ దివ్యాంగ సంఘాల సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రంథాలయ సిబ్బందితో సమావేశమైన చైర్మన్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, (ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో గ్రంథాలయ సిబ్బందితో చైర్మన్ రఘువీర్‌సింగ్ శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ పెద్దపల్లి ఇన్‌ఛార్జి కార్యదర్శి సరిత గ్రంథాలయ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. సమయ పాలన పాటించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేసే వారిపై తగిన విధంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రంథాలయ సంబంధించిన రికార్డులు, ఫైల్స్ పరిశీలించిన తగిన సూచనలు ఇచ్చారు. సమావేశంలో జూనియర్ అసిస్టెంట్ మొహమ్మద్ గఫార్, కేంద్ర గ్రంథాలయం పెద్దపల్లి నుంచి యోనోస్ ఖాద్రి, స్వరూప, శాఖ గ్రంథాలయం గోదావరిఖని నుంచి దీప, శాఖ గ్రంథాలయం మంథని నుంచి సుమతి, కమాన్‌పూర్ నుంచి మస్తాన్, జూపల్లి నుంచి మొగిలి, ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ నుంచి సంపత్ కుమార్ తదితరులున్నారు.



## సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు మోడీ ప్రభుత్వం కుట్రలు

### - గోదావరిఖనిలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం

గోదావరిఖని, (ప్రభాతవార్త.

సింగరేణిని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, టీఆర్ఎస్ అధికార ప్రతినిధి పర్లపల్లి రవి, టిబిజికెఎస్ నాయకులు వడ్డెపల్లి శంకర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణికి సంబంధించిన బొగ్గు బ్లాక్‌లను వేలం వేయడాన్ని నిరసిస్తూ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆదేశాల మేరకు గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో టీఆర్ఎస్, టిబిజికెఎస్ నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామగుండంలో జరిగిన సభ సందర్భంగా ప్రధాని మోడీ సింగరేణి విషయంలో ఇచ్చిన మాటను తప్పారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంపై మోడీ సవితి ప్రేమ దీంతో బట్టబయలు అయ్యిందని అన్నారు. సింగరేణి కార్మిక వర్గం కేంద్రంలో మోడీ సర్కారును తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కన్నూరి సతీష్ కుమార్, దాతు శ్రీనివాస్, కల్వచర్ల క్రిష్ణవేణి, నాయకులు తోడేటి శంకర్ గౌడ్, జెవి రాజు, మండ రమేష్, అచ్చ వేణు, జాహిద్ పాషా, రఫీక్, తానిపర్తి గోపాల్ రావు, చెరుకు బుచ్చిరెడ్డి, దీటి బాలరాజు, నారాయణదాసు మారుతి, శేషగిరి, మేకల సమ్మయ్య, వెంకటేష్, ఇనుముల సత్యం, చల్లగురుగుల మొగిలి, వెలకపల్లి శ్రీనివాస్, మెతుకు దేవరాజ్, తోకల రమేష్, నూతి తిరుపతి తదితరులున్నారు.



# నూతన పంప్‌హౌస్, సర్వీస్ రిజర్వాయర్ పనుల పరిశీలన

**- జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ**

*నిర్మల్, ప్రభాతవార్త :*

ఇసురాళ్ల గుట్టవద్ద నూతనంగా నిర్మిస్తున్న పంప్‌హౌస్, సర్వీస్ రిజర్వాయర్ పనులను జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడేతో కలిసి శనివారం పరిశీలించారు. ఈనెల చివరి నాటికి ప్రాజెక్టు పనులను పూర్తి చేయాలని పబ్లిక్ హెల్త్ అధికారులను ఆదేశించారు. అంతకుముందు జిల్లా పాలనాధికారి సమావేశ మందిరంలో మున్సిపల్ అధికారులతో ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతూ మంచినీటి సరఫరా అభివృద్ధి పథకం మిషన్ భగీరథ అర్బన్ ఆధ్వర్యంలో 40 కోట్ల రూపాయలతో చేపట్టిన మిషన్ భగీరథ పనుల ప్రగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటి టౌన్‌లోనఇ రోడ్లపైన, రోడ్డుకు ఇరువైపులా కూడా మట్టి, దుమ్మూ ఉండకుండా



చూడాలని, పిచ్చిమొక్కలు, గడ్డి ఉంటే ఎప్పటికప్పుడు తీసివేయాలని, ఎక్కడైనా కనిపించినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆదేశించారు. మున్సిపాలిటిలో సానిటేషన్ అస్సలు బాగాలేదని, రోజుకు మున్సిపాలిటి ట్రాక్టర్స్ ఎన్ని తిరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. సానిటేషన్ వర్కర్స్‌కి బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలని, ఉదయం 6 గంటలలోగా హాజరు అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు మైనర్ రేపర్స్ ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. భైంసా, నిర్మల్, ఖానాపూర్ మున్సిపల్ కమీషనర్‌లు సంపత్‌కుమార్, రత్నాకర్, పబ్లిక్ హెల్త్ డిఈ ఈ జె. సంతోష్, ఈఈ నాగేశ్వర్‌రావు, హరిభూషణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు కేంద్రాల పరిశీలన

**- జిల్లా కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి/ ప్రభాతవార్త :*



ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా తరోడా, మాటేగామ్ కేంద్రాలను జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ శనివారం పరిశీలించారు. ప్రత్యేక ఓటరు సవరణ జాబితా-2023 రూపకల్పనలో భాగంగా శనివారం జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ ముధోల్ మండలం తరోడా, మాటేగాంలలో ఏర్పాటుచేసిన ఓటరు నమోదు కేంద్రాలను అదనపు కలెక్టర్ హేమంత్ బోర్కడేతో కలిసి పరిశీలించారు. అర్హత గల ప్రతీ ఒక్కరిని ఓటరు జాబితాలో పేర్లు నమోదు అయ్యేలా బూత్‌లెవల్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓటరు నమోదు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించి, ఫారం 6,7,8 లలో ఎన్ని నమోదు అయ్యాయని బిఎల్‌వోను అడిగి తెలుసుకున్నారు. చనిపోయిన వారి వివరాలను తీసుకుని జాబితా నుంచి తొలగించాలని, కొత్తగా ఓటరు నమోదుకు, సవరణలకు గాను ప్రజలకు అవగాహన కొరకు జిల్లాలో అవగాహన, చైతన్య కార్యక్రమాలు చేపట్టి ఈ రెండు రోజుల్లో ఎక్కువ మంది నమోదు చేసుకునేలా చూడాలన్నారు. ఆఫ్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను డిజిటలైజేషన్ చేయాలని, ఎప్పటికప్పుడు వచ్చిన దరఖాస్తులను పరిశీలన చేసి మార్పులు, చేర్పులు చేయాలని, ఇంటింటికి వెళ్లి నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్‌లు, బూత్‌లెవల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారమిత పాఠశాలలో గీతా జయంతి వేడుకలు

*కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:*



గీతా జయంతి వేడుకలు పారమిత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. శనివారం కరీంనగర్ లోని పారమిత ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఈ వేడుకల్లో భగవద్గీత యొక్క సారాన్ని, అందులోని నైతిక విలువలను విద్యార్థులకు ముఖ్య అతిథులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తరుణ్ దాస్, డైరెక్టర్ వినోద్ రావు, విద్యాసంస్థల అధినేత ప్రసాద్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తరుణ్ దాస్ మాట్లాడుతూ భగవద్గీతలోని అంశాలు చాలా గొప్పవని అన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి

**నగర మేయర్ సునీల్ రావు**

*కరీంనగర్, ప్రభాతవార్త:*



దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని కరీంనగర్ నగర మేయర్ వై సునీల్‌రావు అన్నారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ దివ్యాంగులు వికలాంగులమనే భావనను మనసుల్లో నుండి తీస వేయాలన్నారు. పట్టుదల, ప్రతిభ ఉన్నప్పుడే సమాజంలో రాణిస్తారని, ఎందరో దివ్యాంగులు ప్రతిభతో అనేక రంగాల్లో రాణించారు అన్నారు. ది వ్యాంగులు సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంద న్నారు. ఉమ్మడి రాష్ట్రంలో దివ్యాంగులకు రూ 500 పెన్షన్ ఇస్తే, స్వరాష్ట్రంలో 3016 రూపాయలు అందిస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని ప్రభుత్వం కలి గిస్తుంద న్నారు. గతంలో ట్రై సైకిల్ ఇచ్చేందుకు కష్టంగా ఉండేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ది వ్యాంగు లకు అవసరమైన వీల్ చైర్లు, చేతి కర్రలు, త్రీ వీలర్, స్కూటీలను అంది స్తున్నామని పేర్కొన్నారు. నగర పాలక సంస్థలో ఉద్యోగస్తులకు అనేక సౌకర్యాలు కల్పిస్తు న్నామని తెలిపారు. వీధి వ్యాపారులు కొరకు వెండింగ్ జోన్లను ఏర్పాటు చేసి దివ్యాం గులకు ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్స హిస్తున్నామని తెలిపారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని ఇన్నాళ్లుగా మహిళ శిశు సంక్షేమ శాఖలో భాగంగా ఉన్న దివ్యాంగులు వృధ్దులు ట్రాన్స్ జెండర్ సంక్షేమ శాఖ విభాగాన్ని ప్రత్యేక మంత్రిత్వ శాఖగా ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అనంతరం కేక్ కట్ చేసి దివ్యాంగులకు స్కూటీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శ్రీలత, పిడి మెప్మా బి రవీందర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జువేరియా, అంధుల పాఠశాల్ ప్రిన్సిపాల్ నర్మదా, లయన్స్ క్లబ్ అధ్యక్ష,



కార్యదర్శులు పెద్ది విద్యాసాగర్, బోడ్ల కృష్ణ జక్కం సంపత్, లక్ష్మణ్, వెన్నం శ్రీనివాస్, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కేశవరెడ్డిపాల్గొన్నారు.

## దివ్యాంగుల సమగ్రాభివృద్ధికి కృషి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*



దివ్యాంగుల సమగ్రాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో స్థానిక అమర్ చంద్ కల్యాణ మండపంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాల్గొని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు మనో ధైర్యంతో జీవితంలో ఉన్న శిఖరాలు సాధించే దిశగా పని చేయాలని, జీవితంలో ఎదిగేందుకు అంగవైకల్యం అడ్డం కావద్దని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ లోపాన్ని మరిచి పట్టుదలతో దివ్యాంగులు ఉన్న స్థాయికి చేరుకోవాలని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతా రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, జిల్గా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీధర్, సంబంధిత అధికారులు, ఎన్జీవోలు, విద్యార్థులు తదితరులున్నారు.

## దివ్యాంగ పిల్లల విద్యకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీఠ

**భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగ దినోత్సవ వేడుకలు**

*చిగురుమామిడి, ప్రభాతవార్త*



ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు చిగురు మామిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలోని దివ్యాంగ భవిత కేంద్రంలో శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్‌లు మాట్లాడుతూ దివ్యాంగ అవయవ లోపంతో జన్మించిన పిల్లలు దైవంతో సమానమని, అటువంటి వారికి సేవ చేయడం అదృష్టంగా భావించాలన్నారు. దివ్యాంగ పిల్లలకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీఠ వేసిందని, అనేక సంక్షేమ పథకాలను కూడా ప్రవేశపెట్టిందని, అట్టి పథకాలను దివ్యాంగ పిల్లల తలిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని, వారిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని అన్నారు. అనంతరం దివ్యాంగులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్, ఎంపిడీఓ ఎం నర్సయ్య, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మన్, ప్రదానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సహిత విద్యా బోధకులు, సీఆర్పీలు పాల్గొన్నారు.